



మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



సంపుటి 11 | సంచిక 87 | కర్నూలు | గురువారం 07-05-2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం

## 17వ ఎస్ఐపీబీ సమావేశంలో చంద్రబాబు





అమరావతి,మే6(శ్రీచక్ర) :రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం తెలిపింది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 17వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టులు 39 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నాయి. విశాఖపట్నంలో రిలయన్స్ సంస్థ రూ.1 లక్ష కోట్లతో భారీ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. కడపలో అదానీ సంస్థ రూ.12 వేల కోట్లతో హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును చేపట్టనుంది. తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ రూ.2,500 కోట్లతో మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను స్థాపించనుంది. ఈ ప్రాజెక్టులకు నిర్దేశిత గడువుకు ముందే అనుమతులతో ఓ బ్రాండ్ సృష్టిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# శ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమ

## శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్



తిరుపతి,మే6(శ్రీచక్ర) : శ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమకు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. క్యారియర్ ఏసీ తయారీ కేంద్రం భారతదేశంలోని తమ ఉత్పత్తుల్లో 80 శాతం శ్రీసిటీలో నుంచి సరఫరా చేయబోతోందని తెలిపారు. కుటుంబంలో తల్లి ప్రేమ ముందు.. ఓ తండ్రి చేసే త్యాగాలు పిల్లల కంటికి తెలియదన్నారు. అలాగే ముఖ్యమంత్రిగా చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి చేసిన కృషిని కొందరు సరిగ్గా అర్థం చేసుకోరని.. అయినా కూడా ఆయన అనుకున్నది సాధిస్తారని చెప్పుకొచ్చారు. పారిశ్రామికవేత్తలకు ఏ రకమైన సేవలైనా ఒక్కవాట్సాప్ మేసేజ్‌తో చేయటానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. శ్రీసిటీలో 70 వేల మంది ఉద్యోగుల్లో 35 వేల మంది మహిళలు ఉన్నారని.. శ్రీశక్తికి ఇది నిదర్శనమన్నారు. శ్రీసిటీలోని పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. ఈ నెలాఖరులోపు ఏఐ ద్వారా నైపుణ్యం ఉన్న వారికి ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుట్టబోతున్నామని లోకేశ్ వెల్లడించారు. శ్రీసిటీలో క్యారియర్ గ్లోబల్ సంస్థ వెయ్యి కోట్లు పెట్టుబడి పెట్టనుంది. తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 3 వేల మందికి ఉపాధి లభించనుంది. శ్రీసిటీ పరిధిలోని ఆరూరు వద్ద ఈ పరిశ్రమకు 40 ఎకరాల స్థలం కేటాయించారు. ఒకటి, రెండు టన్నుల సామర్థ్యం కలిగిన ఏసీలే కాకుండా భారీ పారిశ్రామిక సముదాయాలకు వినియోగించే 1000 టన్నుల నుంచి 5000 టన్నుల సామర్థ్యం కలిగిన కూలింగ్ సిస్టమ్స్‌ను క్యారియర్ సంస్థ తయారుచేయనుంది. ఉదయం సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీ పారిశ్రామికవాడకు చేరుకున్న మంత్రి లోకేశ్‌కు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ప్రతిఒక్కరినీ మంత్రి ఆత్మీయంగా పలకరించి ఫొటోలు దిగారు. శ్రీసిటీలో శంకుస్థాపన అనంతరం మంత్రి లోకేశ్ తిరిగి ఉండవల్లికి వెళ్లనున్నారు.

# నితీశ్ కుమారుడికి మంత్రి పదవి... 7న క్యాబినెట్ విస్తరణ



పాట్నా: మే6(శ్రీచక్ర) బీహార్‌లో ఈనెల 7న కీలక మంత్రివర్గ విస్తరణ జరుగనుంది. గాంధీ మైదానంలో పెద్దఎత్తున ప్రమాణస్వీకార కార్యాక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నారు. బిహార్ మాజీ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తనయుడు నిశాంత్ కుమార్ మంత్రివర్గంలో చేరే అవకాశం ఉంది. జేడీయూ నేతలు మంగళవారం రాత్రి జరిపిన సమావేశంలో ప్రభుత్వంలో చేరాలని నిశాంత్‌ను ఒప్పించినట్టు తెలుస్తోంది. ఢిల్లీ నుంచి పాట్నా వచ్చిన కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ సహా, జేడీయూ నేతలు ప్రస్తుతం 7 సర్క్యులర్ రోడ్డులోని నితీశ్ కుమార్ నివాసంలో సమావేశం జరుపుతున్నారు. ఈ సమావేశంలో మంత్రుల తుది జాబితాను ఆమోదించనున్నట్టు తెలుస్తోంది.మంత్రివర్గంలో చేరేందుకు నిశాంత్ అంగీకారం : చాలాకాలంగా యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరంగా ఉంటున్న నిశాంత్ ప్రభుత్వంలో చేరేందుకు కూడా తొలుత నిరాకరించారు. అయితే మంగళవారంనాడు జరిగిన జేడీయూ సమావేశంలో సీనియర్ నేతలు ఆయనను ప్రభుత్వంలో చేరేందుకు ఒప్పించినట్టు తెలిసింది. ప్రభుత్వంలో ఆయన చేరడం పార్టీకి, రాష్ట్రానికి కూడా కీలకమని నచ్చచెప్పినట్టు సమాచారం. నిశాంత్ ప్రస్తుతం ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు, నితీశ్ హయాంలో జరిగిన అభివృద్ధి పనుల ఫీడ్‌బ్యాక్‌ను సేకరించేందుకు పలు జిల్లాల్లో 'బిహార్ గుడ్‌విల్ యాత్ర' జరుపుతున్నారు. ఆయన గత మే 8న లాంఛనంగా జేడీయూలో చేరారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఝా ఆయనకు సభ్యత్వాన్ని అందజేశారు. మంత్రివర్గంలో 27 మందికి చోటు: కాగా, బిహార్ మంత్రివర్గ విస్తరణలో 27మందికి చేటు కల్పించనున్నారు. బీజేపీ నుంచి 12 మంది, జేడీయూ నుంచి 11 మంది, ఎల్‌జేపీ (రామ్‌విలాస్) నుంచి ఇద్దరు, హెచ్‌ఏఎం, ఆర్ఎల్ఎస్‌పీ నుంచి చెరొకరికి మంత్రివర్గంలో చోటు కల్పించనున్నారు.





# సంఖ్యా బలం కావాలి..

## విజయ్‌కు గవర్నర్ అనుమతి నిరాకరణ

చెన్నై:మే6(శ్రీచక్ర) టీవీకే చీఫ్ విజయ్‌కు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ షాక్ ఇచ్చారు. తగినంత మెజారిటీ చూపించలేకపోవడంతో విజయ్ ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ అనుమతి నిరాకరించారు. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేలు తప్పనిసరని గవర్నర్ స్పష్టం చేశారు. దీంతో తక్షణం ప్రభుత్వం ఏర్పాటుపై సస్పెన్స్ కొనసాగుతోంది.బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను విజయ్ కలుసుకున్నారు. కాంగ్రెస్ మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని, పలు పార్టీలుకూడా తమతో చేతులు కలువనున్నాయని గవర్నర్‌కు విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం అనంతరం అసెంబ్లీలో బలపరీక్ష నిరూపించుకుంటానని విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. అయితే విజయ్ వివరణతో గవర్నర్ సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల బలం అవసరం కాగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి టీవీకే వద్ద ప్రస్తుతం 112 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. విజయ్ రెండు సీట్లలో గెలవడంతో ఒక సీటును వదులుకోవడం అనివార్యం. దీంతో టీవీకే చేతిలో 107 మంది సభ్యుల బలం మాత్రమే ఉన్నట్టయింది. కాంగ్రెస్ బలం కూడా కలిపితే టీవీకే బల నిరూపణకు మరో 6 మంది ఎమ్మెల్యేలు అవసరం.ఏఐడీఎంకే 47 సీట్లలో గెలవగా, అందులోని ఒకవర్గం టీవీకే వైపు మొగ్గుచూపుతోంది. పీఎంకే-4, ఐయూఎంఎల్-2, సీపీఐ-2, సీపీఎం-2, డీఎండీకే, ఐఎంఎంకే చెరో సీటు కలిగి ఉన్నాయి. టీవీకేకు చిన్న పార్టీల నుంచి మద్దతు లభించే అవకాశాలు బలంగానే ఉన్నాయి. అయితే అధికారికంగా మద్దతు ఇస్తేనే సంఖ్యాబలాన్ని విజయ్ చూపించుకునే అవకాశం ఉంటుంది.

# బందరు చరిత్ర తిరగరాసేలా అభివృద్ధి

## పట్టణంలో అన్ని ప్రాంతాలకు మంచినీటి సరఫరా

## మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టీకరణ



మచిలీపట్నం,మే6(శ్రీచక్ర) బందరు చరిత్ర తిరగరాసేలా అభివృద్ధి చేసి చూపిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మచిలీపట్నంలోని అన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. గత ఐదేళ్ల మున్సిపాలిటీ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. బుధవారం బందరులో తాగునీటి పైపులైన్లు, డీడబ్ల్యూఎమ్ రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. బందరులోని ప్రతి ప్రాంతానికి రోడ్లు, తాగునీటి సౌకర్యాలు అందించేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆరోపణలు, విమర్శలు తప్ప మాజీ మంత్రి పేర్నినానికి బందరు అభివృద్ధి పట్టదని విమర్శించారు. అభివృద్ధి పనులను అడ్డుకుంటే తొక్కి పడేస్తామని కొల్లు రవీంద్ర వార్నింగ్ ఇచ్చారు. గతంలో రోడ్లను కూడా పట్టించుకోలేదని వైసీపీపై మంత్రి విరుచుకుపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంతలు లేని మచిలీపట్నాన్ని సాకారం చేశామన్నారు. తాగునీటి సమస్యల పరిష్కారానికి రూ.28 లక్షల వ్యయంతో పనులు ప్రారంభించామని తెలిపారు. గతంలో ఎంపీగా పని చేసిన కొనకళ్ల నారాయణ రావు, ప్రస్తుత ఎంపీ వల్లభనేని బాలశౌరి కృషితో కేంద్రం నుంచి నిధులు వచ్చాయని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు సమకూర్చి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఇళ్ల నిర్మాణ ప్రాంతంలో ఇనుము దొంగిలించేశారంటూ పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తూ.. ఆధారాలు చూపించమంటే తేలుకుట్టిన దొంగల్లా పారిపోతున్నారని మండిపడ్డారు. మార్కెట్ యార్డులో పెట్టిన ఇనుము పాడైపోతుంటే.. దాన్ని వేరే ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం కోసం వినియోగించడం లో తప్పేముందని ప్రశ్నించారు. తప్పు జరిగితే ఫిర్యాదు చేయాలని.. కానీ అధికారులను బెదిరించడం దుర్మార్గమని మండిపడ్డారు. 2014-19 మధ్య పేదల కోసం నిర్మించిన టిడ్కో ఇళ్లను గత ఐదేళ్లు లబ్ధిదారులకు అందకుండా పాడుబెట్టారని మంత్రి ఆరోపించారు. కరగ్రహారం లే అవుట్ పేరుతో వైసీపీ నాయకులు పేదల భూములను తక్కువ ధరకు కొని ప్రభుత్వానికి అధిక ధరకు అమ్మి లాభాలు పొందారని వ్యాఖ్యానించారు. ఇళ్లు కట్టుకోవడానికి కూడా పనికిరాని ప్రాంతాల్లో భూ కేటాయింపుల పేరుతో దోచుకున్నారన్గి ÷ర్ అయ్యారు. ఆ లే అవుట్లలో రోడ్లు, తాగునీటి సౌకర్యాలు ఎందుకు ఏర్పాటు చేయలేదని పేర్ని నాని, జగన్ రెడ్డిని ప్రశ్నించారు. పేర్నినాని రోజూ మీడియా ముందుకు వచ్చి చెత్త ఆరోపణలు చేయడం తప్ప అభివృద్ధి కోసం ఒక్క ఆలోచన కూడా చేయలేదని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు.

# బెంగాల్ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముహూర్తం ఖరారు



కోల్‌కతా,మే6(శ్రీచక్ర) పశ్చిమ బెంగాల్‌లో ఓటర్లు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. దీంతో భారతీయ జనతా పార్టీ కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తుంది. ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టనున్నారనే అంశంపై పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. వారిలో ఒకరిని ఎంపిక చేసేందుకు ఆ పార్టీ అగ్ర నాయకత్వం రాష్ట్రానికి చెందిన కీలక నేతలతో వరుసగా చర్చలు జరుపుతోంది. అయితే పశ్చిమ బెంగాల్ రాజకీయాలకు సంబంధించిన కీలక పరిణామం చోటు చేసుకుంది.మే 9వ తేదీ (శనివారం) ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య బుధవారం కోల్‌కతాలో ప్రకటించారు. ఉదయం10 గంటలకు మహానగరంలోని ప్రతిష్టాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని వివరించారు.గురువారం సాయంత్రం కోల్‌కతాలో శాసనసభా పక్ష సమావేశం జరుగుతుందని సమిక్ భట్టాచార్య తెలిపారు. ఈ సమావేశంలో శాసనసభా పక్ష నేతను పార్టీ ఎమ్మెల్యేలు అంతా కలిసి ఎన్నుకుంటారని చెప్పారు. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ,పలువురు కేంద్రం మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎన్డీయే నాయకులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నేతలతోపాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరవుతారని పార్టీ నేతలు చెబుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర నాయకత్వం చెబుతుంది.

# సంపాదకీయం

## మాస్ తో పెట్టుకుంటే మడతే...

దేశ రాజకీయాల్లో చరిత్రలో గత రెండేళ్లు అత్యంత కీలకమైన మార్పులకు సాక్ష్యంగా నిలిచాయి. తమ రాష్ట్రాల్లో ఎదురులేని నాయకులుగా వెలుగొందిన అగ్రనేతలు నేడు తమ సొంత గడ్డపై ఓటమి పాలయ్యారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఢిల్లీ, అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. 2026లో జరిగిన పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు మమతా బెనర్జీ రాజకీయ జీవితంలో ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయాయి. ముఖ్యమంత్రిగా ఉంటూ ఆమె తన సొంత నియోజకవర్గమైన భవానీపూర్‌లో పరాజయం పాలయ్యారు. భారతీయ జనతాపార్టీ అభ్యర్థి సువేందు అధికారి చేతిలో ఆమె 15వేల ఓట్లకుపైగా తేడాతో ఓటమి చెందారు. ఈ ఓటమిని మమతాబెనర్జీ జీర్ణించుకోలేకపోయారు. ఇది ప్రజాతీర్పు కాదని, కేవలం లూటీ మాత్రమేనని ఆమె తీవ్ర స్థాయిలో ఆరోపించారు. గత చరిత్రను పరిశీలిస్తే 2021 ఎన్నికల్లో కూడా ఆమె నందిగ్రామ్ నియోజకవర్గంలో ఇదే సువేందు అధికారి చేతిలో ఓడిపోయారు. అయితే అప్పట్లో ఆమె పార్టీ ఘన విజయం సాధించడంతో ఆమె ముఖ్యమంత్రిగా కొసాగారు. కానీ 2026లో పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేక, బీజేపీ రాజకీయ వ్యూహాల ఒత్తిడి ఆమె పతనానికి దారి తీశాయి. దక్షిణ భారత రాజకీయాల్లో బలమైన నేతగా గుర్తింపు పొందిన ఎంకే స్టాలిన్‌కు కూడా 2026 చేదు అనుభవాన్ని మిగిల్చింది. మే 2026లో జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే అధినేత స్టాలిన్ తన నియోజకవర్గం కొలత్తూరులో ఊహించని విధంగా ఓడిపోయారు. వరుసగా మూడుసార్లు ఇక్కడి నుంచి గెలిచిన ఆయనకు ఈసారి ఓటరు మొహం చాటేశారు. టీవీకే పార్టీ అభ్యర్థి వీఎస్ బాబు చేతిలో ఆయన 8, 795 ఓట్ల స్వల్ప తేడాతో పరాజయం పాలయ్యారు. ఈ ఓటమి స్లాలిన్‌ను, డీఎంకే శ్రేణులను తీవ్ర ఆత్మరక్షణలోకి నెట్టింది. ఒక ముఖ్యమంత్రి తన సొంత నియోజకవర్గంలో ఓడిపోవడం అనేది ఆ రాష్ట్రంలో మారుతున్న రాజకీయ గాలికి నిదర్శనంగా చెబుతున్నారు.గతంలో కూడా ఇలాంటి ఉద్దండులు ఓడిపోయిన చరిత్ర ఉంది. రాజకీయాల్లో అనతి కాలంలోనే అగ్రస్థానానికి చేరుకున్న అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ ఓటర్లు 2025లో షాక్ ఇచ్చారు. ఫిబ్రవి 2025లో జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఓటమి చెందారు. బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ చేతిలో ఆయన సుమారు మూడు వేలకుపైగా ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. అధికారంలో ఉన్న వారు ఓడిపోవడం అనే ప్రక్రియ 2023 అసెంబ్లీ ఎన్నికల నుంచి ఊపందుకుంది. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం పాలైంది. దీని వల్ల అప్పటి ముఖ్యమంత్రులు అశోక్ గెహ్లాట్(రాజస్థాన్), భూపేష్ బఘేల్(ఛత్తీస్‌గఢ్) తమ కుర్చీలను కోల్పోవాల్సి వచ్చింది. ఈ రెండు రాష్ట్రాల్లో బీజేపీ స్పష్టమైన మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. మమతా బెనర్జీ, స్టాలిన్,కేజ్రీవాల్‌వంటినాయకులుతమ సొంత నియోజకవర్గాల్లో ఓడిపోవడంఅనేది కేవలంవ్యక్తిగతఓటమికాదు.పశ్చిమ బెంగాల్ లోనని కీలకమైన నియోజకవర్గం భవానీపూర్‌లో హోరాహోరీ పోరు ముగిసింది. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో భవానీపూర్ నియోజకవర్గంలో విజయం సాధించిన బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి, మమతా బెనర్జీని 15,114 ఓట్ల తేడాతో ఓడించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో భవానీపూర్ నియోజకవర్గం ఆరంభం నుంచే అందరి దృష్టిని ఆకర్షించింది. యాదృచ్ఛికంగా, భవానీపూర్‌తో పాటు నందిగ్రామ్‌లో కూడా సువేందు అధికారి 9000కుపైగా ఓట్ల తేడాతో గెలుపొందారు. ఈ ఓటమి తృణమూల్‌కు, ముఖ్యంగా మమతాబెనర్జీకి బిగ్ షాక్ అనే చెప్పాలి. ఈసారి బెంగాల్‌లో కాషాయ తుపాను సంచలనాలు నమోదుచేసింది. చాలా జిల్లాల్లో కమలా పువ్వులు వికసించాయి. అనేక చోట్లతృణమూల్ కాంగ్రెస్‌ను దాదాపుగా తుడిచిపెట్టేశారు. నందిగ్రామ్, భవానీపూర్ అనే రెండు నియోజకవర్గాల్లో సువేందు అధికారి పోటీ చేయంతో అందరి దృష్టి ఈ రెండు అసెంబ్లీ నియోజకవర్గాలపై పడింది. నందిగ్రామ్‌లో సువేందు సమీప ప్రత్యర్థి తృణమూల్‌కు చెందిన పవిత్ర కర్. ఈ అభ్యర్థి ఎన్నికలకుముందుబీజేపీని వీడి తృణమూల్‌లో టికెట్ పొందారు. ఈ పవిత్ర కర్ ఒకప్పుడు సువేందు సహాయంతో బీజేపీలో చేరారని వినికిడి. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో సువేందు ఈఅభ్యర్థిని ఓడించారు. అది ఆయా పార్టీల పతనాన్ని లేదా ప్రజల్లో ఉన్న ఆగ్రహాన్ని సూచించే కీలక సంకేతం. ఇక అస్సాంలో అస్సాం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని షాక్ ఇచ్చాయి. ముఖ్యంగా ఆ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రచారంలో ఉన్న, మూడుసార్లు ఎంపీగాగెలిచిన గౌరవ్ గొగోయ్ తన సొంత ఇలాకా జోర్హాట్‌లో ఓటమి పాలవ్వడం అందరినీ విస్మయానికి గురిచేసింది. మాజీ ముఖ్యమంత్రి తరుణ్ గొగోయ్ వారసుడిగా భారీ అంచనాలతో బరిలోకిదిగిన గౌరవ్.. బీజేపీ సీనియర్ నేత హితేంద్రనాథ్ గోస్వామిచేతిలోదాదాపు 22,000 ఓట్ల భారీతేడాతో పరాజయం పాలయ్యారు.తన లోక్‌సభ పరిధిలోని దాదాపు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూకాంగ్రెస్‌పట్టు కోల్పోవడం గమనార్హం. గౌరవ్ గొగోయ్ ఓటమికి ప్రధాన కారణం ప్రజలకు అందుబాటులో లేకపోవడమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# నీటి కోసం గ్రామం కలిసికట్టుగా నంద్యాల జిల్లాలో ఆదర్శంగా నిలిచిన మల్యాల

**పూడికతీతతో పునర్జీవం పొందిన కృష్ణయ్య కుంట**

**జలధార – జలహారతితో మల్యాల గ్రామానికి నీటి భరోసా**

**గ్రామస్థుల ఐక్యతతో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం**

**ఉపాధి హామీ పథకం ద్వారా కుంటకు కొత్త జీవం**

**పశువుల దాహార్తి తీర్చే జీవనాధారం మళ్లీ నిండుతోంది**









నందికొట్కూరు , మే 6 (శ్రీచక్ర): నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల గ్రామనీ ఒక చిన్న గ్రామం. కానీ నీటి సంరక్షణలో పెద్ద సందేశాన్ని అందించినది. గ్రామంలోని కృష్ణయ్య కుంట – దాదాపు ఒక ఎకరం విస్తీర్ణంలో ఉన్న ఈ నీటి వనరు, సంవత్సరాలుగా గ్రామ ప్రజలకు, ముఖ్యంగా పశువులకు జీవనాధారంగా నిలిచింది. రోజూ 500 నుంచి 600 పశువులు ఈ కుంటలోని నీటితో దాహం తీర్చుకుంటూ వచ్చాయి. వేసవిలో నీటి కొరత ఎక్కువయ్యే సమయంలో కూడా ఈ కుంట గ్రామానికి ఆదారంగా నిలిచేది. అవసరమైనప్పుడు గ్రామస్తులు కూడా ఇక్కడి నుంచే నీటిని వినియోగించేవారు. అయితే, గత రెండు సంవత్సరాలుగా పూడిక తీయకపోవడంతో కుంటలో నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా తగ్గిపోయింది. పరిస్థితి మరింత దిగజారుతూ, కుంట పూర్తిగా ఎండిపోవడానికి చేరువైంది. గ్రామంలో నీటి సమస్య మళ్లీ తలెత్తే సూచనలు కనిపించాయి. ఈ విషయంపై సమాచారం అందుకున్న జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారు తక్షణమే స్పందించి, సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గ్రామ ప్రజలకు, పశువులకు ఉపయోగపడే ఈ కృష్ణయ్య కుంటను పునరుద్ధరించడం అత్యవసరమని గుర్తించిన ఆమె, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఓఉఔఖీఇఊ) కింద పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారి ఆదేశాల మేరకు అధికారులు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుని, కుంటలో పూడిక తీత పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించారు.గత రెండు వారాలుగా మట్టి బుట్టలతో మోస్తూ, చెమటోడ్చుతూ పనిచేస్తున్న గ్రామస్థుల ఉత్సాహం చూస్తే ఇది కేవలం పని కాదు – తమ భవిష్యత్తు కోసం చేస్తున్న యజ్ఞంలా అనిపిస్తుంది. ప్రతిరోజూ సుమారు 100 నుంచి 120 మంది వరకు శ్రామికులు పనులకు హాజరై, ఎంతో నిబద్ధతతో కృషి చేస్తున్నారు. గ్రామస్తులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పనుల్లో పాలుపంచుకుంటూ, తమ గ్రామానికి అవసరమైన నీటి వనరును కాపాడుకోవడంలో భాగస్వాములవుతున్నారు. జిల్లా కలెక్టర్ గారి మార్గదర్శకత్వంలో సాగుతున్న ఈ కార్యక్రమం, గ్రామంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. ఈ పనులకు రూ. 4,17,541/- అంచనా వ్యయం కేటాయించబడింది. అలాగే ఐఅ కెనాల్ నుండి సిమెంట్ కాల్వ ద్వారా నీటిని ఈ కుంటకు మళ్లించే ఏర్పాట్లు కూడా ఉన్నాయి, ఇది కుంటను మరింత స్థిరంగా నీటితో నింపే కీలక అంశంగా మారింది. జలధార – జలహారతి కార్యక్రమం కింద చేపట్టిన ఈ చర్యలు ఇప్పటికే ఫలితాలను చూపించడం ప్రారంభించాయి. పూడిక తొలగింపుతో కుంటలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. దీని వల్ల భూగర్భ జలాలు పునరుద్ధరించబడుతూ, చుట్టుపక్కల బోర్లు, బావుల్లో నీటి మట్టం కూడా పెరుగుతుంది. ఈ మార్పుతో రైతులకు సాగునీటి భరోసా లభించడమే కాకుండా, గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య కూడా గణనీయంగా తగ్గుతుంది. ముఖ్యంగా పశువులకు ఇకపై వేసవిలో నీటి ఇబ్బంది ఉండదనే నమ్మకం గ్రామస్థుల్లో పెరిగింది. మల్యాల గ్రామ ప్రజల ఐక్యత, కృషి, సంకల్పమే ఈ కుంటను మళ్లీ జీవంతో నింపుతోంది. "మన నీరు – మన భవిష్యత్తు" అనే సందేశాన్ని ఆచరణలో చూపిస్తూ, మల్యాల గ్రామం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది. చిన్న ప్రయత్నం? పెద్ద మార్పు? ఇదే మల్యాల విజయగాథ!

# గ్రామస్థాయిలోనే ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక బృందం

**"వన్ మంత్?వన్ విలేజ్?ఫోర్ విజిట్స్" కార్యక్రమం అమలు**

**ప్రతి గురువారం ఒకే గ్రామంలో అధికారులు పర్యటనలు**

**నాలుగు విడతల్లో సమస్యల స్వీకరణ నుంచి పరిష్కారం వరకు చర్యలు**


**రెవెన్యూ సమస్యలపైప్రత్యేక దృష్టిసారించాలి:జిల్లా కలెక్టర్‌రాజకుమారి గణియా**



నంద్యాల, మే 06 (శ్రీచక్ర): ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి, వేగవంతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా రెవెన్యూ సంబంధిత సమస్యలను గ్రామస్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా "వన్ మంత్ – వన్ విలేజ్ – ఫోర్ విజిట్స్" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కింద ప్రతి గురువారం రోజున ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, అదే గ్రామాన్ని నెలలో నాలుగు వారాల పాటు అధికారులు సందర్శించాలని కలెక్టర్ సూచించారు. ఈ బృందంలో తహసీల్దార్, ఎంపీడీఓ, వీఆర్ఓ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, పంచాయతీరాజ్ విభాగం ఏఈ, సాగునీటి శాఖ అధికారులు, అవసరమైతే అటవీ శాఖ అధికారులు పాల్గొని గ్రామాల్లో సమస్యలను గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు తక్షణ సేవలు అందించడం, పెండింగ్ ఫిర్యాదులను తగ్గించడం, వివాదరహిత గ్రామాల నిర్మాణం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి మండలంలో ప్రతి నెల ఒక రెవెన్యూ గ్రామాన్ని ఎంపిక చేసి నాలుగు విడతలుగా కార్యక్రమాన్ని అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మొదటి విడతలో గ్రామంలో ఫిర్యాదుల స్వీకరణ, రికార్డుల ప్రదర్శన, సాధారణ సమస్యల పరిష్కారం చేపట్టాలి. రెండో విడతలో ఫీల్డ్ స్థాయి పరిశీలనలు నిర్వహించి వినతులపై విచారణ చేయాలి. మూడో విడతలో సమస్యల పరిష్కారం, ఆదేశాల జారీ, మ్యూటేషన్లు వంటి చర్యలు తీసుకోవాలి. నాలుగో విడతలో గ్రామ సభ నిర్వహించి పరిష్కరించిన అంశాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. భూమి హక్కుల నమోదు (ఖీూఖీ), వెబ్‌ల్యాండ్ సమస్యలు, సర్వే నంబర్లలో పొరపాట్లు, సరిహద్దు వివాదాలు, మార్గ హక్కుల సమస్యలు, కుటుంబ భూ వివాదాలు, ఆక్రమణలు, ఖాతా మార్పిడి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అందిన అన్ని ఫిర్యాదులను పీజీఆర్‌ఎస్‌లో నమోదు చేసి, సమయపాలనతో పరిష్కరించాల్సిందిగా సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో గ్రామస్థాయిలోనే సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని, ప్రతి వారం కార్యక్రమ పురోగతిని స్వయంగా సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. పీజీఆర్‌ఎస్ ద్వారా ఫిర్యాదుల నమోదు, పరిష్కారాన్ని ట్రాక్ చేస్తూ పారదర్శకతను మరింత పెంచుతామని పేర్కొన్నారు. మే 2026 నుండి ప్రతి నెల మొదటి నుండి నాలుగవ గురువారాల వరకు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తూ, ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకాన్ని బలోపేతం చేయడమే లక్ష్యమని తెలిపారు. నిరంతర పర్యవేక్షణతో పారదర్శక పాలన అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రజలకు చేరేలా ఎమ్మెల్యేగా తన కర్తవ్యాన్ని ముందుకు తీసుకెళ్తున్న ఆదిమూలం





వరదయ్యపాలెం మే 06(శ్రీ చక్ర)యువతకు ఉపాధి, ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం.సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం20 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే రూ.1.80 కోట్లతో సీకే పూడి కాజ్వే నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి మార్గాలను సుగమం చేస్తూ, మరోవైపు మౌలిక వసతుల కల్పనలో భాగంగా రూ.1.80 కోట్లతో సీకే పూడి కాజ్వే నిర్మాణానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శంకుస్థాపన చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కేవీబీ పురం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అపూర్వ స్పందన లభించింది. 12కు పైగా బహుళ జాతీయ కంపెనీలు పాల్గొని, 700కు పైగా ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించాయి. ఈ సందర్భంగా అర్హులైన 20 మంది అభ్యర్థులకు ఎమ్మెల్యే ఆదిమూలం తమ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుకున్న యువత ఖాళీగా ఉండకూడదనే ఉద్దేశంతోనే ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేసామన్నారు, శ్రీ సిటీ, తిరుపతి, చెన్నై ప్రాంతాలకు చెందిన దిగ్గజ కంపెనీలను ఇక్కడికి రప్పించాం. స్థానికంగానే ఉపాధి కల్పించి యువతను ఆర్థికంగా నిలబెట్టడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని పేర్కొన్నారు. పదో తరగతి నుంచి పీజీ వరకు చదివిన వారందరికీ అవకాశాలు కల్పించడం సంతోషకరమని ఆయన అన్నారు.ఉపాధి కల్పనతో పాటు, ప్రజల రవాణా ఇబ్బందులను తొలగించేందుకు ఎమ్మెల్యే ఆదిమూలం సీకే పూడి వద్ద రూ. 1.80 కోట్లతో నిర్మించనున్న నూతన కాజ్వే నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ నిర్మాణం పూర్తయితే వర్షాకాలంలో స్థానిక రైతులకు, ప్రయాణికులకు ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోతాయని, రాకపోకలు సుగమం అవుతాయని ఆయన వివరించారు.చెన్నయ్య చిత్రపటానికి ఎమ్మెల్యే శ్రద్ధాంజలికేవిబి పురం మండలం కలత్తూరు లో పది రోజుల క్రితం మరణించిన చెన్నయ్య చిత్రపటానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఆర్.లోకనాథం, డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఏ. గణేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల శాతం పెంచేందుకు ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించాలి. కాజులూరు ఎంపీడీవో రాంబాబు



కాజులూరు, మే 6( శ్రీచక్ర)పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థుల స్థానంలో విద్యార్థులను భర్తీ చేసేందుకు ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేయాలని కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు విద్యాశాఖ అధికారులకు సూచించారుబుధవారం కాజులూరు మండల పరిషత్ కార్యాలయం నందు ఉదయం 11 గంటలకు నిర్వహించిన సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబు మాట్లాడుతూ బడిలో పిల్లల నమోదు పెంచడంతో పాటు ఇటీవల 10 వ తరగతి పరిక్షల్లో ఉత్తీర్ణులు అయి, ఉన్నత తరగతులకు వెళ్తున్న విద్యార్ధులకు సమానంగా మండల పరిధిలో సుమారు 610 మందిని కొత్తగా ఎన్రోల్ చేయడానికి అనుగుణంగా ఎన్రోల్ మెంట్ డ్రైవ్ లను నిర్వహించాలన్నారు . అలాగే 10 వ తరగతి నందు ఉత్తీర్ణులు కాలేకపోయిన విద్యార్థులు అందరిని పరిక్షలలో ఉత్తీర్ణులు చేయడానికి నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పర్యవేక్షణ చేయాల్సిందిగా మండల విద్యాధికారి ? ఎఎ జాన్, సి.ఆర్.పి.లు,ఐ.సి.డి.యస్ సిబ్బంది మండలంలోగల వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్స్ కి ఆదేశాలు జారి చేస్తూ, కాకినాడ జిల్లా కలెక్టర్, ఆదేశాల మేరకు గత సంవత్సరం విద్యార్ధుల సంఖ్య కంటే కనీసం10మందినిఅదనంగా స్కూల్ లో ఎన్రోల్ మెంట్‌పెంచాలనిఈసందర్భంగాఎంపీడీవో రాంబాబు సూచించారు.

## భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి




మంత్రాలయం, మే 6,(శ్రీచక్ర) : మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి వారి దర్శనం కోసం మంగళూరు, బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులు, పత్తికొండ అసెంబ్లీ పరిశీలకులు వై. సీతారామిరెడ్డి , వైఎస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి అన్నారు... బుధవారం మండల కేంద్రంలో వైకె ట్రావెలర్స్ యాజమాన్యం వారు నూతనంగా తీసుకు వచ్చిన స్లీపర్ కోచ్ బస్సు కు ప్రత్యేక పూజలు చేసి జెండా ఊపి బస్సు ను ప్రారంభించారు. వీరితో పాటు వైస్సార్సీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులు, ఆదోని అసెంబ్లీ పరిశీలకులు ఆర్. పురుషోత్తం రెడ్డి , అడ్వకేట్ బూదూరు లక్ష్మి నారాయణ రెడ్డి , గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. వీరికి శాలువ కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి స్వీట్ బాక్స్ లు అందజేశారు.

## ప్రైవేట్ కార్పొరేట విద్యాసంస్థల దోపిడిని అరికట్టాలి..

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్ షాబీర్ భాష డిమాండ్**




మంత్రాలయం, మే 6,(శ్రీచక్ర) : ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి జీవో నెంబర్ ఒకటి 1కి వ్యతిరేకంగా పట్టణంలో ఫ్లెక్సీలు, ఓర్డింగ్ బోర్డులు పెట్టి తప్పుడు ప్రచారాలు నిర్వహిస్తున్న ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల అక్రమ దోపిడిని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ తాలూకా సమితి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద సమావేశం నిర్వహించారు. జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లాప్రధాన కార్యదర్శి యస్.షాబీర్ భాష, జిల్లా సహాయ కార్యదర్శి థామస్, జిల్లా ఉపాధ్యక్షుడు ఈరేష్×లు మాట్లాడుతూ, మంత్రాలయం లో ఉన్నటువంటి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అక్రమంగా ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ప్రచారాలు నిర్వహించకూడదని నిబంధన ఉన్నప్పటికీ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి తమ విద్యా సంస్థల యొక్క ర్యాంకుల ప్రచారాలు నిర్వహిస్తూ పెద్దపెద్ద ఫ్లెక్సీలు, బోర్డింగ్ బోర్డులు పెట్టి ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ, విద్యార్థుల తల్లిదండ్రులపై తీవ్ర ఒత్తిడి తీసుకువస్తున్నారని అన్నారు. అడ్మిషన్ల పేరుతో భారీగా ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మారుస్తున్నారని, కొన్ని విద్యా సంస్థలు అయితే ప్రభుత్వం నుండి ఎలాంటి గుర్తింపు లేకున్నా ముందస్తు అడ్మిషన్లు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు పెద్ద పెద్ద ప్రచార బోర్డులు పెట్టి, ప్రధాన కూడలిలలో పెద్ద పెద్ద ఫ్లెక్సీలతో ప్రచారాలు నిర్వహిస్తూ పిఆర్వోలను విద్యార్థుల ఇండ్లకు పంపించి అడ్మిషన్లు నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వా నియమ నిబంధనలు ఉల్లంఘించి ప్రచారాలు నిర్వహిస్తూ అడ్మిషన్లు చేస్తున్నప్పటికీ మంత్రాలయంలో ఉన్నటువంటి విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలకు నిదర్శనం అన్నారు. విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లోపం వల్లే ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు వాళ్లకిష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ నియామ నిబంధనలు ఉల్లంఘించి ప్రభుత్వ గుర్తింపు లేకుండా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల ఎదుట ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కోశాధికారి వీరేష్,నాయకులు, శివ , ఆకాష్, నర్సప్ప, రాజు, నవీన్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పారదర్శక సేవలు అందించడమే లక్ష్యం

**రాజ ముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకం**

**పంపిణీ చేసిన జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**

కర్నూలు, మే, 06 (శ్రీచక్ర): రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ హక్కులను మరింత భద్రపరచడం, భూములకు సంబంధించి పారదర్శక రికార్డులను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు. బుధవారం సి. బెలగల్ మండలం, కొత్తకోట గ్రామం, స్వర్ణ గ్రామ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ? రైతులకు భూమిపై పూర్తి హక్కు, భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తోందన్నారు. రాజముద్రతో జారీ చేస్తున్న కొత్త పాసుపుస్తకాలు ప్రభుత్వ ధృవీకరణకు ప్రతీకగా నిలుస్తాయని, భూ రికార్డుల విషయంలో రైతులకు మరింత నమ్మకం కలిగిస్తాయని పేర్కొన్నారు. భూముల వివరాలు స్పష్టంగా, పారదర్శకంగా నమోదు కావడం ద్వారా భవిష్యత్తులో వివాదాలు తగ్గే అవకాశముందని తెలిపారు. తహసీల్దార్ వెంకటలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించండి

**సర్వేకు ముందు రైతులకు ముందస్తు నోటీసులు అందజేయాలి**

**నిర్దేశించిన సమయంలోపు రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి**

**జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**



కర్నూలు, మే, 06 (శ్రీచక్ర): జిల్లాలో 5వ దశలో నిర్వహిస్తున్న రీ సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, సర్వే నిర్వహణకు ముందు రైతులకు ముందస్తు నోటీసులు అందజేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు.బుదవారం కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలో 5వ దశలో నిర్వహిస్తున్న రీ సర్వే ప్రక్రియను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ-సర్వే కార్యక్రమాన్ని ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలో జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సందర్శించి భూమి సరిహద్దుల నిర్ధారణ, భూ సంబంధిత రికార్డుల పరిశీలన, రోవర్ యంత్రం పని తీరు తదితర అంశాలను జేసీ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రీ-సర్వే బృందాలు నిర్వహిస్తున్న కొలతల విధానం, సాంకేతిక పరికరాల వినియోగం, భూ వివరాల నమోదు ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రైతుల భూముల హద్దులు ఖచ్చితంగా నమోదు కావాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రైతులతో నేరుగా మాట్లాడిన జాయింట్ కలెక్టర్...రీ-సర్వే ప్రక్రియకు సంబంధించిన నోటీసులు మీకు అందాయా?, భూ సర్వే తేదీలు మరియు వివరాలు ముందుగానే తెలియజేస్తున్నారా?, అధికారులు మీ సందేహాలకు సమాధానాలు ఇస్తున్నారా? వంటి అంశాలపై ఆరా తీశారు. రైతులకు పూర్తి సమాచారం అందేలా చూడాలని, ప్రతి దశలో పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు. రీ-సర్వే ప్రక్రియ వల్ల భూ వివాదాలు తగ్గి రైతులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. భూముల సరిహద్దులు శాస్త్రీయ పద్ధతిలో నమోదు కావడం ద్వారా భవిష్యత్తులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ రికార్డులను నవీకరిస్తోందని తెలిపారు. కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామ పరిధిలో మొత్తం 7,157 ఎకరాల భూమి ఉండగా, సుమారు 2,300 మంది రైతులు ఉన్నారని అధికారులు జాయింట్ కలెక్టర్‌కు వివరించారు. గ్రామంలో రీ-సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. రీ-సర్వే ప్రక్రియకు సంబంధించిన రైతుల ఈ-కేవైసీ నమోదు కార్యక్రమాన్ని ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించి, ప్రతి అర్హత రైతు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని జేసీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగరాజు, సర్వే సిబ్బంది, గ్రామస్థులు, రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలకు గ్రామాల్లోనే పరిష్కారం కోసం ఒక నెల - ఒక గ్రామం - నాలుగు పర్యటనలు కార్యక్రమం ప్రారంభం జిల్లాలో రేపటి గురువారం నుంచే ఈ కార్యక్రమం అమలుకు శ్రీకారం

**గ్రామాలను 'రెవెన్యూ ఫిర్యాదుల రహిత గ్రామాలు'గా మార్చడమే ఈ కార్యక్రమం లక్ష్యం**

**ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి×జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

కర్నూలు, మే 06 (శ్రీచక్ర): గ్రామాలను 'రెవెన్యూ ఫిర్యాదుల రహిత గ్రామాలు'గా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక నెల - ఒక గ్రామం - నాలుగు పర్యటనలు కార్యక్రమం అమలు చేస్తోందని, జిల్లాలో ఈ కార్యక్రమం రేపటి గురువారం నుంచే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో భూసమస్యలను సత్వరంగా, న్యాయమైన పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల గురువారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సర్వే పూర్తయిన గ్రామాలు లేదా భూ సమస్యలు ఎక్కువగా ఉన్న గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తహసిల్దార్, ఎంపీడీవో, ఏఈ పిఆర్, ఏఈ హౌసింగ్, ఏ ఈ జల వనరుల శాఖ, ఏఈ ఆర్డబ్ల్యుఎస్, ఎండోమెంట్స్, అటవీ శాఖ తదితర మండల స్థాయి అధికారులంతా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందులో భాగంగా మొదటి గురువారం ప్రజల నుండి



వినతులను స్వీకరించడంతో పాటు ప్రభుత్వ భూములను పరిశీలించడం, విచారణలు చేపట్టడం, నోటీసులు అందచేయడం వంటి ప్రక్రియలను నిర్వహించాలని తెలిపారు. రెండవ గురువారం మొదటిసారి స్వీకరించిన అర్జీలను పరిష్కరించడం, కొత్తగా వినతులు తీసుకోవడం చేయాలన్నారు. గురువారం గత రెండు గురువారాల్లో స్వీకరించిన వినతుల పరిష్కారం గురించి, విచారణలు, ఉత్తర్వుల గురించి ప్రజలకు తెలియపరచడం చేయాలన్నారు. నాలుగవ గురువారం గత మూడు గురువారాల్లో ఏమేమి సమస్యలను పరిష్కరించారన్న వివరాలను గ్రామ సభ నిర్వహించి ప్రజలకు వివరించాలని కలెక్టర్ ఆదేశించారు. భూ సమస్యల సత్వర పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఒక నెల- ఒక గ్రామం- నాలుగు పర్యటనలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రేపటి నుండి ఎల్ఆర్ఎస్ మేళా

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**రెండు రోజుల పాటు కౌన్సిల్ హాల్లో నిర్వహణ**

**ఫీజు చెల్లింపు, పత్రాల సమర్పణతో వెంటనే అప్రూవల్ ప్రొసీడింగ్స్**



కర్నూలు, మే 06 (శ్రీచక్ర): అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణకు సంబంధించి లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) కు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు ప్రక్రియ పూర్తి చేసుకునేందుకు కర్నూలు నగరపాలక సంస్థ ప్రత్యేకంగా "ఎల్ఆర్ఎస్ మేళా"ను నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చల్లా ఓబులేసు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకొని ఫీ-ఇంటిమేషన్ ఉన్న దరఖాస్తుదారులు ఫీజు చెల్లించిన వెంటనే అప్రూవల్ ప్రొసీడింగ్స్ పొందవచ్చని, షార్ట్‌ఫాల్ ఉన్న వారు అవసరమైన పత్రాలు సమర్పించి, ఫీజు చెల్లించిన వెంటనే అప్రూవల్ ప్రొసీడింగ్స్ పొందవచ్చని పేర్కొన్నారు. ఈ మేళాకు పట్టణ ప్రణాళిక అధికార యంత్రాంగం, ప్లానింగ్ కార్యదర్శులు, ఎల్‌టిపిలు హాజరవుతున్నారు.గురు, శుక్రవారల్లో రెండు రోజుల పాటు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో గురు, శుక్రవారాల్లో ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఎల్ఆర్ఎస్ దరఖాస్తు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు.

## శభాష్.. ప్రణీతమ్మ..!

**బ్లాక్ స్పాట్‌ను అందంగా తీర్చిదిద్దడంపై కమిషనర్ ప్రశంసలు**

కర్నూలు, మే 06 (శ్రీచక్ర): నగరంలోని చెన్నమ్మ సర్కిల్ నుండి ముజఫర్ నగర్ వెళ్లే రహదారిలో ఉన్న ఒక బ్లాక్ స్పాట్‌ను అందంగా తీర్చిదిద్దడంపై నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు స్థానిక ఇంచార్జి శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఎంజల్ ప్రణీతను అభినందించారు. బ్లాక్ స్పాట్ వద్ద కంచె ఏర్పాటు చేసి, మొక్కలు, బల్లలు, స్వచ్ఛ సర్వేక్షన్‌కు సంబంధించిన మార్గదర్శకాలు, సూచనల బ్యానర్లు, అలాగే నీడ కోసం గ్రీన్ షెడ్లు ఏర్పాటు చేసి ఆహ్లాదకరమైన వాతావరణం సృష్టించారు. దీంతో బుధవారం అక్కడికి వెళ్లిన కమిషనర్ 'శభాష్ అమ్మా!' అంటూ ఎంజల్ ప్రణీతకు కితాబిచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య పర్యవేక్షక యంత్రాంగం బ్లాక్ స్పాట్‌ను తీర్చిదిద్దిన విధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని, ప్రతి ఒక్కరూ తమ తమ పరిధిలో వినూత్న ఆలోచనలను ఆచరణలోకి తీసుకురావాలని సూచించారు. శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు స్వీయ నిర్ణయాలతో తనదైన శైలిలో పనితీరు కనబరచాలని తాను మొదటి నుంచి చెబుతున్నానని, బాగా పనిచేసే వారికి ప్రోత్సహిస్తామని తెలిపారు. కాగా అంతకు ముందు కమిషనర్ కల్లూరు ప్రాంతంలోని వివిధ ప్రాంతాల్లో, బుధవారపేటలో పారిశుద్ధ్య తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు తదిత రులు పాల్గొన్నారు.



## అయ్యా కొంచెం పక్కకు జరగండి ఎంపీ శబరమ్మకు మా కష్టం చెబుకుంటే పరిష్కారం అయితది

**టీడీపీ జిల్లా ఆఫీసే భూమి పూజ వద్ద కూడా ఎంపీ**

**డాక్టర్ బైరెడ్డి శబరి ప్రజల నుంచి వినతుల స్వీకరణ**

నంద్యాల,మే 6 (శ్రీచక్ర): ఓ మహిళల తన వికలాంగురాలై బిడ్డను అతి కష్టంపై సంకన వేసుకొని అయ్యా కొంచం పక్కకు జరగండి మా కష్టం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరమ్మకు చెబికుంటే పరిష్కారం అయితది అని వందల మందిని దాటుకుంటూ రావడాన్ని చూసి అందరు ఆశ్చర్యానికి గురైయ్యారు. బుధవారం నంద్యాల నూనెపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో రెండు ఎకరాలు మార్కెట్ యార్డు భూమిలో 30 ఏళ్ల లీజు పద్ధతిలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా నూతన కార్యాలయ నిర్మాణంకు రాష్ట్ర మంత్రులు బి. సి. జనార్దన్ రెడ్డి, ఎన్ ఎం డి ఫరూక్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు బుడ్డా. రాజశేఖరరెడ్డి, గిత్తా. జయసూర్య లతో పాటు అనేక మంది టీడీపీ ప్రముఖులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన మహిళలు, ఇతరులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి తమ సమస్యలను వినతి పత్రం రూపంలో ఇచ్చేందుకు పోటీ పడ్డారు. టీడీపీ జిల్లా కార్యాలయం భూమి పూజలో పాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ అందరం ఐక్యంగా జిల్లా కేంద్రంలో పార్టీ ఆఫీస్ నిర్మాణంలో భాగస్వాములు కావడం ఆనందంగా ఉందని, నిర్మాణం త్వరగా పూర్తి చేసుకొని టీడీపీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అర్జీదారులు అధికంగా తన కోసం రావడంతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అక్కడే ప్రజా ధర్బార్ నిర్వహించి ఓపికగా అందరి వినతి పత్రాలు తీసుకొని, అక్కడి నుంచే సంబందిత అధికారులకు ఫోన్ ద్వారా భాధితుల సమస్యలు వివరించి కొన్ని అక్కడికక్కడే పరిష్కారం చూపారు. తోచుకోవద్దు మీ అందరికి సమయం ఇస్తా, మీ సమస్యలకు పరిష్కారం ప్రభుత్వం ద్వారా చూపిస్తా అన్నారు. ఎండలో వికలాంగురాలిని మోసుకొని వచ్చిన తల్లి వద్దకే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వచ్చి సమస్య విని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి సదరన్ క్యాంపు డ్యూటీ డాక్టర్ కు ఫోన్ చేసి వికలాంగులను తిప్పుకోవద్దు, ఈమెను మీ దగ్గరకు ఇప్పుడే పంపుతున్నా వారి సమస్య పరిష్కరించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.



# శ్రీసిటీలో క్యారియర్ ఏసీ కంపెనీకి లోకేష్ శంకుస్థాపన

## యువతకు వ్యవస్థాపక నైపుణ్యం అవసరం

**నేటి యువతే రేపటి వ్యవస్థాపకులు**

**జిల్లా మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ డైరెక్టర్:నల్లె.వీర ప్రసన్నకుమార్ చేతులమీదుగా బుక్స్ పంపిణీ.**





కాజులూరు, మే 6 (శ్రీచక్ర).జిల్లాలో యువతకు వ్యవస్థాపక నైపుణ్యం అవసరమని కాకినాడ జిల్లా మైక్రో, స్మాల్, అండ్ మీడియం ఎంట్రప్రెస్స్ డైరెక్టర్ నల్లె వీర ప్రసన్న కుమార్ అన్నారు. ఈ మేరకు రైసింగ్ అండ్ ఆక్సిలరేటింగ్ ఎం.ఎస్ఎండ్ పెర్ఫార్మెన్స్ (రాంప్) కార్యక్రమాన్ని నాగమల్లి తోట జంక్షన్ ప్రమీల అపార్ట్మెంట్ యస్ 1లో ఉన్న ఇన్స్టిట్యూట్లో నిర్వహించారు. 20 రోజుల నైపుణ్య శిక్షణా తరగతుల ముగింపులో భాగంగా అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుతం ఆహార ఉత్పత్తులకు మంచి ప్రాధాన్యత ఉందని, యువత ఆ వైపుగా అడుగులు వెయ్యాలని సూచించారు. ప్రపంచ బ్యాంకు నిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల్లో వ్యస్థాపక నైపుణ్యం అభివృద్ధి చేసే దిశగా 20 రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్టు ఆయన తెలియజేశారు. ఇలాంటి మంచి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఈసందర్భంగా వీర ప్రసన్న కుమార్ కోరారు. త్వరలో మరిన్ని బ్యాచ్లు ప్రారంభించనున్నట్లు ఆయన ఈసందర్భంగా తెలియజేశారు. అలాగే విద్యార్థులు పారిశ్రామిక వ్యాపార రగంలో అవగాహన కలిగి ఉండాలని ర్యాంప్ కార్యక్రమం కోఆర్డినేటర్ రంజీత్ తెలియజేశారు.ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా మైక్రో, స్మాల్, అండ్ మీడియం ఎంట్రప్రెస్స్ డైరెక్టర్ నల్లె వీర ప్రసన్న కుమార్ శిక్షణ తరగతులకు హాజరైన వారికి పుస్తకాలను ఆయన చేతులమీదుగా పంపించేశారు .అలాగే నేటి యువతే రేపటి వ్యవస్థాపకులు అని వీర ప్రసన్న కుమార్ ఈసంధర్బంగా పేర్కొన్నారు.

## వన్ మంత్, వన్ విలేజ్ ఫోర్ విజిట్, కార్యక్రమానికి శ్రీకారంతాసిల్దార్ చిరంజీవి వెల్లడి.




మార్కాపురం మే 6( శ్రీ చక్ర)మార్కాపుర జిల్లా లెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మార్కాపురం మండల వ్యాప్తంగా ఒక నెలలో ఒక విలేజ్ లో నాలుగు రెవెన్యూ సదస్సులు నిర్వహించి గ్రామంలో ఉన్న ప్రతి రెవెన్యూ సమస్యకు పరిష్కరించే దిశగా నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని మండల తాసిల్దార్ చిరంజీవి వెల్లడించారు. అందులో భాగంగా నరసింహపురం గ్రామాన్ని ఈనెల సెలెక్ట్ చేసినట్లు తెలుపుతూ, అదేవిధంగా మండలంలో ఉన్న ప్రతి విలేజ్ ఈ కార్యక్రమంలో భాగంగా, ఒక నెలలో, ఒక విలేజ్, నాలుగు విజిట్ల ద్వారా సదస్సులు నిర్వహించి, సమస్యలను పరిష్కరించే దిశగా, ప్రజలకు అవగాహన చేపట్టడం ద్వారా గ్రామస్థాయిలోనే వారి వారి సమస్యలకు పరిష్కారం అందించే విధంగా ఉన్నతాధికారులఆదేశాలమేరకుచర్యలుచేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు.

## త్వరలో పూర్తి కానున్న పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు.ప్రాజెక్టు పై ప్రత్యేక శ్రద్ధ పెట్టిన ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం

**బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి వెల్లడి**

మార్కాపురం మే 6 శ్రీ చక్రమార్కాపురం .కరువు.కాటకాలతో. సతమతమవుతున్న మార్కాపురం జిల్లా ప్రజలకు త్వరలో కృష్ణా జలాలు అందనున్నాయని, దీంతో ఈ ప్రాంత ప్రజల కళ సాకారం కానుందని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరు రామచంద్రా రెడ్డి అన్నారు.గత వైసిపి ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణం పట్ల పూర్తిగా నిర్లక్ష్యం ప్రదర్శించిందని విమర్శించారు. ఎన్ డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులకు అధిక ప్రాధాన్యత నిస్తూ నిధులు కేటాయించడం.జరుగుతుందన్నారు.అందులో భాగంగానే రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డాక్టర్ రామానాయుడు గత 20 మాసాల కాలంలో పలుసార్లు ప్రాజెక్టును సందర్శించిస్వయంగా పనులను పర్యవేక్షిస్తూ మరోవైపు వేగవంతం చేయించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు.ఈ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందా అని గత మూడు దశాబ్దాలుగా మార్కాపురం జిల్లా వాసులువెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి అయితే ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలోని 32 మండలాలలో 4 లక్షల 32 ఎకరాలకు సాగునీరు, 16 లక్షల మందికి డ్రింకింగ్ వాటర్ అందుతుందని అన్నారు. అంతే కాకుండా ముఖ్యంగా నూతన మార్కాపురం జిల్లాలో రైతులు, ప్రజల జీవన ప్రమాణాలు కూడా ఎంతో మెరుగుపడతాయని ఆయన అన్నారు. నిర్మాణ పనులు పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసి ఈ ప్రాంత ప్రజలను నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మోసం చేశారని ఆయన గుర్తు చేశారు.ఈ ప్రాంత ప్రజలను అంతలా అన్యాయం చేసిన వైసీపీ పార్టీ ఇటీవల పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ పనులు పూర్తి చేయాలని రౌండ్ టేబుల్స్ సమావేశం నిర్వహించడం సిగ్గుచేటని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి రామచంద్రారెడ్డి విమర్శించారు.



**శ్రీసిటీ కేవలం ఒక పారిశ్రామిక పార్క్ కాదు, గ్లోబల్ తయారీ కేంద్రం**

**ఇదొక చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించిన మంత్రి లోకేష్**

శ్రీసిటీ, మే 06(శ్రీచక్ర):ప్రపంచ ప్రఖ్యాత క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్ అనుబంధ సంస్థ క్యారియర్ ఎయిర్ కండిషనింగ్ ఢ రెఫ్రిజిరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్లోని శ్రీసిటీలో రూ. 1,000 కోట్ల పెట్టుబడితో నూతన తయారీ కేంద్ర నిర్మాణాన్ని బుధవారం ప్రారంభించింది. ఇది దక్షిణ భారతదేశంలో క్యారియర్కు తొలి తయారీ యూనిట్ కానుంది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, మానవ వనరుల శాఖ నారా లోకేష్ ముఖ్య అతిధిగా ఈ కంపెనీ నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్, క్యారియర్ గ్లోబల్ యాజమాన్య ప్రతినిధులు డేవిడ్ ఎల్ గిట్లిన్, మైఖేల్ ఎల్ గియర్జెస్, సుందరేశన్ నారాయణన్, శ్రీసిటీ ప్రతినిధులు శ్రీని రాజు, డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బారాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ భారతదేశంలోని అత్యంత చురుకైన పారిశ్రామిక ఎకోసిస్టమ్లలో ఒకటైన శ్రీసిటీలో ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా ఉందన్నారు. ఇది కేవలం ఒక ప్రాజెక్టును ప్రారంభించడం మాత్రమే కాదు, భారతదేశ డిజిటల్ మరియు ఏఐ అభివృద్ధి యొక్క తదుపరి అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. క్యారియర్ సంస్థ నాయకత్వానికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి, క్యారియర్ కేవలం ఒక కంపెనీ కాదు, ప్రపంచం శీతలీకరణ ఆలోచన విధానాన్ని మార్చిన పయనీర్ సంస్థగా అభివర్ణించారు. “నా మొదటి ఎయిర్ కండిషనర్ కూడా క్యారియర్దే. కాబట్టి ఇది కేవలం వ్యాపార సంబంధం కాదు, ప్రత్యేకమైన అనుబంధం. మోడ్రన్ ఎయిర్ కండిషనింగ్ను కనిపెట్టడం నుండి డాలర్ల 50 బిలియన్ గ్లోబల్ సంస్థగా ఎదగడం వరకు క్యారియర్ ఎప్పుడూ ఆవిష్కరణలో ముందంజలో ఉంది. ఇప్పుడు ఆ ఆవిష్కరణ మన రాష్ట్రానికి వస్తోంది. దీని ద్వారా రూ.1000 కోట్ల పెట్టుబడి సుమారు 3,000 స్థానిక ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఇది మన రాష్ట్రం, మన ఎకోసిస్టమ్ మరియు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంపై నమ్మకానికి నిదర్శనం” అని మంత్రి వ్యాఖ్యానించారు. “శ్రీసిటీ కేవలం ఒక పారిశ్రామిక పార్క్ కాదు, గ్లోబల్ తయారీ కేంద్రం. 8,500 ఎకరాల విస్తీర్ణంలో 31 దేశాలకు చెందిన 250 కంపెనీలు ఉన్నాయి. వి6 బిలియన్ ఎగుమతులు, 70,000 ఉద్యోగాలు, అందులో 50% మహిళలకు చెందడం విశేషం. ఆటోమోటివ్ నుండి ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ నుండి ఇంజనీరింగ్ వరకు వేదిక అయిన శ్రీసిటీ “మేక్ ఇన్ ఇండియా” మరియు “మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్”కు ప్రతీక. ఉద్యోగుల్లో మహిళల భాగస్వామ్యం దాదాపు 50 శాతంగా వున్న శ్రీసిటీ ‘‘స్త్రీ సిటీ’’గా కూడా గుర్తింపు పొందుతోంది’’ అని లోకేష్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే “కూల్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా”గా గుర్తింపు పొందింది. 9 ప్రముఖ ఏసీ తయారీ సంస్థలు, 30+ సరఫరా సంస్థలు ఇక్కడ ఉన్నాయి. 2027 నాటికి భారతదేశంకు అవసరమైన 60% ఏసీలు, 2028 నాటికి 80% ఇక్కడే తయారు అవుతాయని ఆశిస్తున్నాం అని ఆయన చెప్పారు. అలాగే, క్యారియర్ మన రాష్ట్రాన్ని ఎంచుకోవడానికి యువ మరియు ఉత్సాహభరిత నాయకత్వం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, కేంద్ర-రాష్ట్ర సమన్వయం (డబుల్ ఇంజిన్ ప్రభుత్వం) మూడు ప్రధాన కారణాలుగా వెల్లడించారు. క్యారియర్ కు అన్నివిధాలా సహాయ



సహకారాలు అందిస్తామని చెప్పారు. త్వరలో యువత కోసం ఏఐ ఆధారిత స్కిల్లింగ్ ప్లాట్ఫారమ్ (నైపుణ్యాభివృద్ధి) “మైక్రోనెట్” ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. క్యారియర్ గ్లోబల్ చైర్మన్ ఢ సీఈఓ డేవిడ్ ఎల్ గిట్లిన్ మాట్లాడుతూ, ఈ ప్రాజెక్ట్ క్యారియర్ భారత ప్రయాణంలో కీలక మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. 100 మిలియన్ డాలర్ల ఈ పెట్టుబడి ద్వారా ఆవిష్కరణలు, సుస్థిరత, స్థానిక ప్రతిభాభివృద్ధికి తమ కట్టుబాటును చాటుతున్నామని అన్నారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ భారత్ లో కీలకం కానుందని వ్యాఖ్యానించిన క్యారియర్ శ్రీసిటీ ప్లాంట్ ఎండీ సుందరేశన్, రాష్ట్ర ప్రభుత్వ సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ, క్యారియర్ శ్రీసిటీని ఎంపిక చేసుకోవడం గర్వకారణమని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ భారతదేశ అభివృద్ధి దిశగా క్యారియర్ నమ్మకాన్ని ప్రతిబింబిస్తోందని, స్థానిక నైపుణ్యాభివృద్ధి మరియు సుస్థిర పారిశ్రామిక వృద్ధికి ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. కాగా, 39 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పడనున్న ఈ యూనిట్లో అధునాతన చిల్లర్లు తయారు చేయనున్నారు. ఐదు సముద్ర తీర నౌకాశ్రయాలకు సమీపంలో ఉండటం వల్ల ఎగుమతులకు అనుకూలంగా మారనుంది. వచ్చే ఏడాది చివరి నాటికి కార్యకలాపాలు ప్రారంభించే ఈ ప్లాంట్ ద్వారా సుమారు 3,000 ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు సృష్టించబడనున్నాయి. అలాగే గ్రీన్ మాన్యుఫాక్చరింగ్ విధానాలతో శక్తి సామర్థ్యం గల కూలింగ్ సొల్యూషన్ల తయారీకి ఇది కేంద్రంగా మారనుంది.

## అయితపూడి హైస్కూల్లో నూరుశాతం ఉత్తీర్ణత

**నూరుశాతంతో మండలంలో ప్రథమ స్థానం కైవసం**

**నలుగురు స్కూల్ టాపర్స్ 12 మందికి 500 పైబడి మార్కులు**

**విజేతలకు అభినందనలు ఘనంగా సత్కారాలు.**



కాజులూరు, మే 6 ( శ్రీచక్ర)ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన 10వ తరగతి పరిక్షా ఫలితాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అయితపూడి విద్యార్థులు 100 శాతం ఉత్తిర్ణత సాధించి ప్రభంజనం సృష్టించడమే కాకుండా కాజులూరు మండల పరిధిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకు న్నారు.27 మంది విద్యార్థు లకు 27 మంది ఉత్తిర్ణత సాధించడంతో నూరుశాతం ఫలితాన్ని సొంత చేసుకున్న విద్యార్థులను గ్రామంతో పాట మండలంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, అభినందనలు ప్రశంసలు అందుకుంటున్నారు.స్కూల్ టాప్పర్స్ గా అనాల లావణ్య , సూరంపూడి మహేష్ బాబులకు 568 మార్కులు పొందగా గునిపే చరణ్ కుమార్-566 మార్కులు,బుంగా లహరి- 565 దాసరి లక్ష్మి ప్రణతి-563 మార్కులు చాదించి స్కూల్ టాపర్స్ గా నిలిచారు.అలాగే 27 మందిలో 12మంది విద్యార్థులు 500 మార్కులు పైబడి చాదించారు . దీంతో 25 మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్ లో ఉత్తిర్ణత సాధించగా ఇద్దరువిద్యార్థులు సెకండ్ క్లాస్ లో ఉత్తిర్ణత చాదించారు.ఇదిఇలాఉండగామాథ్స్ సబ్జెక్టులో 100(ఇద్దరు)సైన్స్-100(ఒకరు)తెలుగు-99(ఇద్దరు )సోషల్-98(ఇద్దరు)హిందీ-97(ఒకరు)ఇంగ్లీష్-94(ఒకరు) మార్కులు చాదించి తమ ప్రతిభను చాటుకున్నారు.దీంతో హైస్కూల్లో విజేతలైన విద్యార్థులకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసంర్బంగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి తమ పాఠశాల విద్యార్థులు సాధించిన ఉత్తీర్ణతకు విద్యార్థుల అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు . అలాగే తమ హైస్కూల్ విద్యార్థులు 10వ తరగతి పరిక్షా ఫలితాలు సాధించడంలో విద్యార్థుల పట్టుదల,ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని తాము అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.అలాగే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిఉండి ఎవరైతే కష్టపడి చదువుతారో వాళ్ళ గొప్ప విజయాలు సాధిస్తారని ఆమెపేర్కొన్నారు.ఈసంర్బంగా ఏర్పాటు చేసినవిద్యార్థుల సన్మాన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు,ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు,నాయకులు,గ్రామపెద్దలు,విద్యాదాతలు, ఎస్ ఎం సి కమిటీ చైర్మన్, సభ్యులు, విద్యార్థులు తల్లితండ్రులు తదితరులు పాల్గొని విజేతలను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## యువతకు వ్యవస్థాపక నైపుణ్యం అవసరం. నేటి యువతే రేపటి వ్యవస్థాపకులు

**జిల్లా మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ డైరెక్టర్:**

**నల్లె.వీర ప్రసన్నకుమార్ చేతులమీదుగా బుక్స్ పంపిణీ.**

కాజులూరు, మే 6 (శ్రీచక్ర).జిల్లాలో యువతకు వ్యవస్థాపక నైపుణ్యం అవసరమని కాకినాడ జిల్లా మైక్రో, స్మాల్, అండ్ మీడియం ఎంట్రప్రెస్స్ డైరెక్టర్ నల్లె వీర ప్రసన్న కుమార్ అన్నారు. ఈ మేరకు రైసింగ్ అండ్ ఆక్సిలరేటింగ్ ఎం.ఎస్ఎండ్ పెర్ఫార్మెన్స్ (రాంప్) కార్యక్రమాన్ని నాగమల్లి తోట జంక్షన్ ప్రమీల అపార్ట్మెంట్ యస్ 1లో ఉన్న ఇన్స్టిట్యూట్లో నిర్వహించారు. 20 రోజుల నైపుణ్య శిక్షణా తరగతుల ముగింపులో భాగంగా అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుతం ఆహార ఉత్పత్తులకు మంచి ప్రాధాన్యత ఉందని, యువత ఆ వైపుగా అడుగులు వెయ్యాలని సూచించారు. ప్రపంచ బ్యాంకు నిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల్లో వ్యస్థాపక నైపుణ్యం అభివృద్ధి చేసే దిశగా 20 రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్టు ఆయన తెలియజేశారు. ఇలాంటి మంచి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఈసందర్భంగా వీర ప్రసన్న కుమార్ కోరారు. త్వరలో మరిన్ని బ్యాచ్లు ప్రారంభించనున్నట్లు ఆయన ఈసందర్భంగా తెలియజేశారు. అలాగే విద్యార్థులు పారిశ్రామిక వ్యాపార రగంలో అవగాహన కలిగి ఉండాలని ర్యాంప్ కార్యక్రమం కోఆర్డినేటర్ రంజీత్ తెలియజేశారు.ఈసందర్బంగా ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా మైక్రో, స్మాల్, అండ్ మీడియం ఎంట్రప్రెస్స్ డైరెక్టర్ నల్లె వీర ప్రసన్న కుమార్ శిక్షణ తరగతులకు హాజరైన వారికి పుస్తకాలను ఆయన చేతులమీదుగా పంపించేశారు .అలాగే నేటి యువతే రేపటి వ్యవస్థాపకులు అని వీర ప్రసన్న కుమార్ ఈసంధర్బంగా పేర్కొన్నారు.





## ప్రకాశం.జిల్లా.మైనార్టీ.డిపార్ట్మెంట్ లోనికి మరో ఇద్దరు చేరిక



మార్కాపురం మే 6 ( శ్రీ చక్ర)మార్కాపురం, ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్గా షేక్ అబ్దుల్ కలాం ని, కనిగిరి నియోజకవర్గ మైనార్టీ డిపార్ట్మెంట్ సెల్ చైర్మన్గా షేక్ మక్బూల్.ని.నియమించారు .మార్కాపురం పట్టణంలో బుధవారం ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారు ఇరువురికి నియామక పత్రాలను అందజేశారు.కనిగిరి నియోజకవర్గ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్గా పనిచేస్తున్న షేక్ అబ్దుల్ కలాం గారు పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేస్తుండటంతో, ఆయన సేవలను గుర్తించి ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా గారి ఆదేశాల మేరకు జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్గా పదోన్నతి కల్పించారు.ఈ సందర్భంగా డా. మహబూబ్ వలి గారు మాట్లాడుతూ, ‘‘కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, మైనారిటీల సంక్షేమానికి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలి” అని ఆకాంక్షించారు. ఇద్దరికీ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

## మార్కాపురం జిల్లా డీఆర్ఓ గా బాధ్యతలు చేపట్టిన ఎం వెంకట.శివరామిరెడ్డి.



మార్కాపురం మే 6 (శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా నూతన డిఆర్ఓగా ఎం వెంకట శివరామిరెడ్డి బుధవారం కలెక్టరేట్లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులు సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.ఇప్పటివరకఆయనఎస్డీసి(కంభం),ఇన్చార్జికనిగిరి ఆర్డీవోగా బాధ్యతలునిర్వహిస్తున్నారు.ఈకార్యక్రమంలోఏఓ రవీంద్రారెడ్డి, తహసిల్దార్ చిరంజీవి, ఇతర రెవెన్యూ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు

## మక్క కొనుగోళ్లు చేపట్టండి

**నిర్మల్ జాతీయ రహదారిపై రైతుల ఆందోళన**

నిర్మల్,మే6(ఆర్ఎన్ఎ): మొక్కజొన్న, జొన్నల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రైతుల ఆందోళన చేపట్టారు. నిర్మల్ జిల్లాలోని దిలావర్పూర్ మండలం గుండంపెల్లి గ్రామ రైతులు నిర్మల్- బైంసా జాతీయ రహదారిపై బైఠాయించారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే కొనుగోలు కేంద్రాలు లేక పంటలు నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర లేక, అప్పులు చేసి పండిస్తే తీరా దాళారులకు అమ్మాల్సిన దుస్థితి నెలకొందన్నారు. జిల్లా కలెక్టర్ వచ్చి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసే వరకు ఆందోళన విరమించబోమని స్పష్టం చేశారు. లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఏపీ జననాయకుడిగా లోకేష్



విజయవాడ, మే 6, తెలుగుదేశం పార్టీలో నారా లోకేష్ ప్రాధాన్యత అందరికీ తెలిసిందే. ఆయన చంద్రబాబు తరువాత స్థానంలో ఉన్నారు. ఈ మధ్యనే ఆయనకు పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని కూడా ఇచ్చారు బాబు ఆయనతో ప్రమాణం చేయించారు. ఇక ప్రభుత్వంలో కీలక శాఖలను చూస్తున్న యువ మంత్రిగా ఉన్నారు. అలా పార్టీ ప్రభుత్వంలో లోకేష్ ప్రాధాన్యతమైన ప్రభావవంతమైన పాత్ర నిర్వహిస్తున్నారు. అయితే ఇది మాత్రమే సరిపోదని జనాలకు పార్టీ జనాలకు లోకేష్ మరింతగా కనెక్ట్ కావాల్సిన అవసరం ఉందని పార్టీ భావిస్తోంది అని అంటున్నారు. రాష్ట్రంలో చూస్తే పక్కా మాస్ లీడర్ గా లోకేష్ ని చూపించాలన్న వ్యూహం టీడీపీకి ఉందని అంటున్నారు. లోకేష్ ఇప్పటికే పార్టీ వారిని కలుస్తున్నారు. ప్రభుత్వంలో మంత్రులతో కూడా ఇంటరాక్ట్ అవుతున్నారు. ఎమ్మెల్యేలతో కూడా ఆయన కలసి మెలసి ఉంటున్నారు. క్యాడర్ కి దగ్గరగా ఉండడం చేస్తున్నారు. అయితే ఇది చాలదని అంత కంటే ఎక్కువగా జనంలో ఉండేలా ఒక బృహత్ కార్యక్రమం పార్టీ పెద్దలు డిజైన్ చేస్తున్నారు. అది ఎంతలా అంటే లోకేష్ పేరు జన బాహుళ్యంలో మారు మోగేలా అని అంటున్నారు. లోకేష్ యువగళం పాదయాత్ర సమయంలో తనలోని నాయకత్వ లక్షణాలను బయటపెట్టారు. దాంతో అందరూ ఆయనలోని కొత్త కోణాన్ని చూశారు అలా ఒకేసారి లోకేష్ పది మెట్లు ఎక్కేశారు. అయితే ఇపుడు పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో లోకేష్ మళ్ళీ జనంతో కనెక్ట్ కావాల్సి ఉందని భావిస్తున్నారు. ఇక నారా లోకేష్ విషయం తీసుకుంటే ఆయన 2023లో చేపట్టిన యువగళం పాదయాత్ర సూపర్ సక్సెస్ అయింది అంతకు ముందు ఆ తరువాత అన్నట్లుగా లోకేష్ పాత్రను మార్చేసింది. ఇక ఆ మీదట టీడీపీ కూటమి విజయం సాధించడం లోకేష్ ప్రభుత్వంలో మంత్రిగా ఉండడం గడచిన రెండేళ్ళలో తన సత్తాను తన శాఖలల నిరూపించుకోవడం వంటివి జరుగుతున్నాయి. అయితే ఈసారి అలా కాదు, 2029 ఎన్నికల నేపథ్యంలో లోకేష్ ఇంతకు ఇంత రాజకీయంగా రాటు తేలాలీ అంటే జనంలో నిత్యం ఉండేలా పార్టీ రాష్ట్ర స్థాయి పర్యటనలు కార్యక్రమాలు డిజైన్ చేస్తోంది అని అంటున్నారు ఫుల్ ఫోకస్ ఉండేలా : ఏపీలో చంద్రబాబుకు దిగ్గజ నేతగా పేరుంది. ఆయన వారసుడిగా లోకేష్ కి పార్టీలో ఎదురులేదు, యాక్సెప్టెన్స్ ఉంది. అయితే జనసామాన్యంలో కూడా దానికి బలమైన ఆమోదం అవసరం అన్నదే పార్టీ వ్యూహకర్తల భావనగా ఉంది. చంద్రబాబు తరువాత సిసలైన నాయకుడు పార్టీకే కాదు రాష్ట్రానికి రేపటి రాష్ట్ర భవిష్యత్తుకూ లోకేష్ అని ఏపీలోని ఆరు కోట్ల జనాలు అంతా ఆమోదించేలా ఉండాలీ అంటే లోకేష్ మరింతగా జనంలో ఉంటూ తన సత్తాను నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని అంటున్నారు. దాని కోసమే పార్టీ ఒక భారీ యాక్షన్ ప్లాన్ ని రూపొందిస్తోంది అని అంటున్నారు. ఒక్క మాటలో చెప్పాలీ అంటే లోకేష్ మీదనే ఫుల్ ఫోకస్ ఉండేలా టీడీపీ పథక రచన చేస్తోంది అని అంటున్నారు. పార్టీ అధినేత వేరు, మంత్రిగా సామర్థ్యం వేరు, ఆరు కోట్ల మంది ఉన్న ఒక రాష్ట్రాన్ని నడిపించే అధినేతగా ఉండడం వేరు. జనాలకు ఆ భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని అంటున్నారు లోకేష్ లో చంద్రబాబుని చూసుకునేలా ఉండాలంటే మరింతగా లోకేష్ జనంలో ఉంటూ కష్టపడాల్సి ఉందని అంటున్నారు. పై స్థాయిలో పార్టీ పరంగా పదవులు అందుకోవడం కాకుండా జనం నుంచే వాటికి తగిన ఆమోద ముద్ర వేయించుకోవాలంటే ప్రజల వద్దకు లోకేష్ వెళ్లడమే ఉత్తమ మార్గం అని పార్టీలో చర్చ సాగుతోంది. దాంతో రానున్న కాలంలో లోకేష్ తో రాష్ట్ర స్థాయిలో పర్యటించేందుకు భారీ కార్యక్రమాలనే డిజైన్ చేయిస్తున్నారు అని అంటున్నారు. అవి ఏ స్థాయిలో ఉంటాయో యువ గళాన్ని మించి ఏ తీరున ఉంటాయో అన్నది వేచి చూడాల్సి ఉంది. ఏది ఏమైనా లోకేష్ జన నాయకుడు అనిపించుకోవాలని చూస్తున్నారు అని అంటున్నారు. సో ఆ దిశగా భారీ కార్యాచరణ అయితే టీడీపీ సిద్ధం చేసి పెడుతోంది అని అంటున్నారు

## విశాఖలో ఎమ్మెల్యే వర్సెస్ కార్పొరేటర్..!

విశాఖపట్టణం, మే 6, విశాఖపట్నంలోని డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి సెంట్రల్ పార్క్ (పాత సెంట్రల్ జైలు రోడ్డు) వద్ద సుమారు ఆరు కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయ తలపెట్టిన ఫుడ్ కోర్టు నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ ప్రాజెక్టుపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం, ప్రస్తుతానికి పనులన్నింటినీ నిలిపివేస్తూ స్టేటస్ కో విధిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కొద్దిరోజుల క్రితమే ఈ ఫుడ్ కోర్టు నిర్మాణానికి విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ అట్టహాసంగా శంకుస్థాపన చేశారు.అయితే, గ్రీనరీ మరియు బహిరంగ ప్రదేశాల కోసం ఉద్దేశించిన సెంట్రల్ పార్క్ స్థలంలో వాణిజ్య పరమైన ఫుడ్ కోర్టును నిర్మించడం నిబంధనలకు విరుద్ధమని జనసేన సీనియర్ నేత, కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ హైకోర్టును ఆశ్రయించారు. పర్యావరణ నిబంధనలను పక్కనబెట్టి, పార్కును వాణిజ్య కేంద్రంగా మార్చడం వల్ల నగరంలోని ఊపిరితిత్తుల్లాంటి పార్కులు దెబ్బతింటాయని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసును విచారించిన జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం స్టేటస్ కో విధిస్తూ ఆదేశాలిచ్చింది.వేసవి సెలవుల అనంతరం కోర్టు తిరిగి తెరిచి, విచారణ జరిగే వరకు ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టవద్దని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో తమ వివరణ ఇవ్వాలని జీవీఎంసీ , వీఎంఆర్డీఏ , జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖలకు నోటీసులు జారీ చేసింది. ఈ పరిణామం ఇప్పుడు విశాఖ జనసేనలో అంతర్గత విభేదాలను రోడ్డుపైకి తెచ్చింది. ఒకవైపు జనసేనఎమ్మెల్యే వంశీకృష్ణ ఈ ప్రాజెక్టును తన ప్రతిష్టాత్మక విజయంగా చెప్పుకుంటుండగా, అదే పార్టీకి చెందిన కార్పొరేటర్ మూర్తి యాదవ్ కోర్టుకు వెళ్లి దాన్ని అడ్డుకోవడం రాజకీయంగా కలకలం రేపుతోంది.నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని మూర్తి యాదవ్ వర్గం ఆరోపిస్తుంటే.. అభివృద్ధిని అడ్డుకుంటున్నారని వంశీకృష్ణ మద్దతుదారులు విమర్శిస్తున్నారు. గతంలో ఇదే ప్రాంతంలో ఉన్న నైట్ ఫుడ్ కోర్టును తొలగించి, పాత వెండర్లను కాదని కొత్త వారికి షాపులు కేటాయిస్తున్నారని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్న తరుణంలో ఈ స్టే రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఉత్తరాంధ్రలో వారసులొస్తున్నారు

విశాఖపట్టణం, మే 6, రాజకీయాల్లో వారసత్వాలకు కొరత, కొదవలేదు. సీనియర్లు తమ కుటుంబాల నుంచి నాయకులను పరిచయం చేస్తున్నారు. యువ నేతలు కూడా దూకుడుగానే వ్యవహరిస్తున్నారు. టికెట్ వస్తుందా రాదా అనే విషయాన్ని వక్కన పెడితే యువ నేతలు ఉత్సాహంగానే రాజకీయాలు చేసేందుకు ముందుకు వస్తున్నారు .ఈ క్రమంలో రాయలసీమ నుంచి ఎక్కువ మంది యువ నేతలు కనిపిస్తుండగా.. అదే స్థాయిలో ఉత్తరాంధ్ర నుంచి కూడా యువ నేతలు రాజకీయ రంగ ప్రవేశం ఇప్పటికే చేశారు. మరి కొందరు రెడీగా కూడా ఉన్నారు. అయితే వీరిలో ఎంతమంది ప్రజలను ఒప్పించగలరు.. మెప్పించగలరు.. ఓటు బ్యాంకును సాధించగలరు.. అనే విషయాలు ఎటు తేలడం లేదు. గత ఎన్నికల్లోనే ఒకరిద్దరు సీనియర్ నాయకులు తమ వారసులను రంగంలోకి దింపాలని భావించారు. , పోటీ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అటు వైసిపి ఇటు టిడిపి కూడా వారసులకు టికెట్లు ఇవ్వలేదు. దీంతో వారసులు పక్కకు తప్పుకోవాల్సి వచ్చింది. అయితే ఇప్పుడు వచ్చే ఎన్నికల నాటికి మాత్రం ఖచ్చితంగా తమ వారసులను బరిలో నెలపాలని సీనియర్లు ఇప్పటినుంచే పట్టుబడుతున్నారు. తమ పిల్లలను నియోజకవర్గాల్లోకి దింపేశారు కూడా. ఇలాంటి వారిలో ఉమ్మడి విశాఖపట్నంలోని నర్సీపట్నం నియోజకవర్గం నుంచి చింతకాయల విజయ్ దూకుడుగా ఉన్నారు. ఈయన పార్టీలో సీనియర్ యువనేతగా పనిచేస్తున్నారు. గత ఎన్నికల సమయంలోనూ దీనికి ముందు కూడా ఆయన యాక్టివ్గా పార్టీ కార్యక్రమాల్లో పార్టిసిపేట్ చేశారువచ్చే ఎన్నికల్లో కచ్చితంగా విజయ్ కు టికెట్ ఇవ్వాల్సిందేనని ఆయన తండ్రి, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పట్టుబడుతున్నారు. పైగా లోకేష్ టీం లో ఉన్నారన్న చర్చ కూడా వినిపిస్తోంది. దీంతో ఖచ్చితంగా విజయ్‌కు టికెట్ లభించటం ఖాయమని అంటున్నారు. ఇక స్థానికంగా ఉన్న రాజకీయాలను గమనిస్తే చింతకాయల విజయ్ కు యువత ఫాలోయింగ్ ఎక్కువగానే ఉంది. ప్రజల్లోనూ అయ్యన్నపాత్రుడుకు ఉన్న సానుభూతి.. వారికి ఉన్న రాజకీయ వర్గం విజయ్‌కు అనుకూలంగానే మారే పరిస్థితి కనిపిస్తోంది. దీంతో ఆయన విజయం సాధించడం ఖాయమని చెబుతున్నారు ఇక ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని ఆముదాల వలస నియోజకవర్గం నుంచి ఈ దఫా తమ్మినేని చిరంజీవి కచ్చితంగా పోటీ చేస్తారని ఆయన తండ్రి అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఘంటాపదంగా చెబుతున్నారు. వాస్తవానికి గత ఎన్నికల్లోనే చిరంజీవి నాగ్‌కు టిక్కెట్టు ఇవ్వాలని సీతారాం పట్టుబట్టారు. కానీ.. అనూహ్యంగా రాజకీయ పరిణామాలు మారిపోవడంతో జగన్ ఈ విషయాన్ని పక్కనపెట్టి సీతారామ్‌కే టికెట్ కేటాయించారు. కానీ ఇప్పుడు ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నందున వచ్చే ఎన్నికల్లో చిరంజీవి నాగ్ కు టికెట్ ఇవ్వాల్సిందేనని సీతారాం తేల్చేశారు. దీనిపై వైసీపీ అధినేత జగన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోయినప్పటికీ టికెట్ ఖాయమనే చర్చ నడుస్తోంది ఇక చిరంజీవి రాజకీయాలను చూసుకుంటే గత రెండు ఎన్నికల్లో కూడా తండ్రి తరఫున ఆయన ప్రచారం చేశారు. యువతను ఆకట్టుకునే లాగా వ్యవహరించారు. ముఖ్యంగా ఐటి రంగంలో అనుభవం ఉన్న చిరంజీవి సోషల్ మీడియా వేదికగా ప్రచారాన్ని ముమ్మరం చేయడం విశేషం. తరచుగా సోషల్ మీడియాలో ఆయన అనేక పోస్టులు పెడుతూ ఉంటారు. యూట్యూబ్ లో చానల్స్ కూడా నడుపుతారు. దీంతో ఆయనకు మంచి ఫాలోయింగ్ ఉందని చెబుతారు. ఇది వచ్చే ఎన్నికల్లో చిరంజీవికి కలిసివచ్చే అంశం అని అంటున్నారు. ఇక ఉత్తరాంధ్రకు చెందిన మరో యువ నాయకుడు కిడారి శ్రావణ్ కుమార్ 2014లో వైసిపి తరఫున అరకు నుంచి పోటీ చేసిన కిడారి సర్వేశ్వరరావు తర్వాత కాలంలో టిడిపిలోకి వచ్చారు. ఆయనకు మంత్రి పదవి దక్కుతుందని కూడా చర్చ నడిచింది.

ఇంతలోనే మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో సర్వేశ్వరరావు మృతి చెందారు. అనంతరం ఆయన వారసుడిగా కిడారి శ్రావణ్ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ క్రమంలోనే చంద్రబాబు ఆయనకు మంత్రి పదవి కూడా ఇచ్చారు. నిజానికి అప్పటికి అటు అసెంబ్లీకి కానీ ఇటు శాసన మండలికి కానీ శ్రావణ్ కుమార్ ప్రాతినిధ్యం వహించడం లేదు. అయినప్పటికీ ఆరు మాసాల పాటు ఆయన మంత్రిగా పనిచేశారు. తర్వాత 2019 ఎన్నికల్లో అదే అరకు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయనకు టిడిపి టికెట్ ఇచ్చింది. కానీ వైసీపీ హవాతో పాటు జగన్ పాదయాత్ర కారణంగా శ్రావణ్ కుమార్ పరాజయం పాలయ్యారు. ఓ రకంగా చెప్పాలంటే ఆయనకు డిపాజిట్ దక్కలేదని కూడా ప్రచారంలో ఉంది. గత ఎన్నికల విషయానికి వచ్చేసరికి అసలు పార్టీ టికెట్ కూడా ఇవ్వలేదు. అంతర్గతంగా చేయించిన సర్వేలు పార్టీ సీనియర్ నాయకులు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకున్న చంద్రబాబు గత ఎన్నికల్లో ఈ టికెట్ను మిత్రపక్షమైన బిజెపికి కేటాయించారు. ఇక వచ్చే ఎన్నికల నాటికైనా కిడారి శ్రావణ్‌కు టికెట్ దక్కుతుందా లేదా అనేది చూడాలి. ప్రస్తుతం అయితే ఆయన తన ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే సమయంలో యువతను ఆకర్షించే దిశగా కూడా ప్రయత్నిస్తున్నారు. కానీ, వచ్చే ఎన్నికల నాటికి టికెట్ విషయంలో పార్టీ నుంచి ఇంకా ఎటువంటి హామీ లభించలేదు. ఆయన చేసే పనితీరు, పార్టీలో వ్యవహరించే విధానాలు, పార్టీని ముందుకు తీసుకెళ్లే విషయంలో ఎలా వ్యవహరిస్తారు అనే అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే టికెట్ పై క్లారిటీ వచ్చే అవకాశం ఉందని స్థానిక టిడిపి నేతలు చెబుతున్నారు. సో ఇలా కొంతమంది యువ నాయకులు ఉత్తరాంధ్ర నుంచి రాజకీయాల్లోకి వచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మరి ఏ మేరకు సక్సెస్ అవుతారు అనేది చూడాలి.

## ఎమ్మెల్సీ అనంతబాబుకు బిగిస్తున్న ఉచ్చు

కాకినాడ, మే 6,సంచలనం సృష్టించిన డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చుట్టూ ఉచ్చు మరింత బిగుస్తోంది. ఈ కేసులో సాక్షులను బెదిరించారన్న అభియోగాలపై అనంతబాబును ఒకరోజు పోలీసు కస్టడీకి అనుమతిస్తూ కాకినాడలోని మొబైల్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న అనంతబాబును పోలీసులు బుధవారం ఉదయం కస్టడీలోకి తీసుకున్నారు. భారీ భద్రత నడుమ ఆయనను రోడ్డు మార్గంలో రాజమహేంద్రవరం నుంచి కాకినాడకు తరలించారు. ఈ రోజు మొత్తం పోలీసుల విచారణ కొనసాగనుంది.డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో కీలక సాక్షులను ప్రలోభపెట్టడం, వారిని బెదిరించడం ద్వారా కేసును పక్కదారి పట్టించేందుకు అనంతబాబు ప్రయత్నించారనేది ప్రధాన ఆరోపణ. ఈ నేపథ్యంలో కాకినాడలోని సర్పవరం పోలీస్ స్టేషన్‌లో పోలీసు అధికారులు ఆయనను విచారించనున్నారు. సాక్షులను ఎవరెవరి ద్వారా బెదిరించారు? దీని వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా? అనే కోణంలో పోలీసులు ప్రశ్నించనున్నారు. గతంలో విచారణ సమయంలో అనంతబాబు సహకరించలేదనే ఆరోపణలు ఉన్న నేపథ్యంలో, ఈ ఒకరోజు కస్టడీని పోలీసులు అత్యంత కీలకంగా భావిస్తున్నారు.విచారణ అనంతరం ఆయనను తిరిగి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించనున్నారు. ఎమ్మెల్సీ కస్టడీ వార్తతో కాకినాడలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ కేసు విచారణ నెమ్మదిగా సాగిందన్న విమర్శలు ఉన్నాయి. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలన్న పట్టుదలతో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. అనంతబాబు జైలులో ఉంటూనే తన అనుచరుల ద్వారా సాక్షులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారనే సమాచారంతో పోలీసులు ఈ కస్టడీని కోరారు. సాక్షులు మాట మార్చకుండా ఉండేందుకు ఈ విచారణ అత్యంత కీలకం కానుంది. జైలు నుంచి లేదా బయట ఉన్న వ్యక్తులతో అనంతబాబు ఎవరితో మాట్లాడారు..? సాక్షులకు వెళ్లిన బెదిరింపు కాల్స్‌కు, అనంతబాబు అనుచరులకు ఉన్న సంబంధంపై పోలీసులు టెక్నికల్ ఆధారాలను సేకరించినట్లు సమాచారం.

## టీడీపీలోకి కేశినేని నాని

విజయవాడ, మే 6, రాజకీయాల్లో కొందరు దురదృష్టవంతులు ఉంటారు. అప్పటివరకు గెలిచిన పార్టీలో ఉండి.. ఎన్నికల ముంగిట ఓడిపోయే పార్టీలో చేరుతుంటారు. ఇలా మూల్యం చెల్లించుకున్న నేతలు ఎంతోమంది ఉన్నారు. అటువంటి వారిలో విజయవాడ మాజీ ఎంపీ కేసినేని నాని ఒకరు. దాదాపు పది సంవత్సరాలు పాటు టిడిపి ఎంపీగా ఉన్నారు నాని. రెండోసారి గెలిచేసరికి ఆయన టిడిపి నాయకత్వంతో విభేదించారు. విజయవాడ రాజకీయాలతో తెలుగుదేశం పార్టీకి దూరమయ్యారు. అనివార్య పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మూడోసారి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అయితే అవమానాన్ని తట్టుకోలేక రాజకీయాలనుంచి దూరమవుతున్నట్లు ప్రకటించారు. అయితే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఆయన టిడిపి నాయకత్వానికి దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది.ట్రావెల్స్ రంగంలో కేశినేని నాని ఉండేవారు. కేశినేని ట్రావెల్స్ ద్వారా సూపరిచితులు. 2009లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ ఏర్పాటు చేయడంతో ఆ పార్టీలో చేరారు. ఆ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. తర్వాత చంద్రబాబు ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీలో చేరారు. 2014లో టికెట్ దక్కించుకొని విజయవాడ ఎంపీ అయ్యారు కేసినేని నాని. ఐదేళ్లపాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారు. టిడిపి నాయకత్వంతో సైతం సమన్వయం చేసుకునేవారు. అధినేత చంద్రబాబుకు దగ్గరగా ఉండేవారు. అయితే 2019లో జగన్ ప్రభంజనంలో సైతం కేసినేని నాని రెండోసారి గెలిచారు. గెలిచిన నాటి నుంచి ఆయన స్వరం మారింది. తన సొంత చరిష్మతో గెలిచినట్లు ఆయన భావించారు. ముఖ్యంగా విజయవాడలో లోకల్ పాలిటిక్స్ తో ఏకంగా అధినేత కుమారుడు లోకేష్ ను విభేదించడం ప్రారంభించారు. అలా పార్టీకి దూరమయ్యారు. అయితే ఇదే అదునుగా ఆయన తమ్ముడు చిన్ని పార్టీలో యాక్టివ్ అయి సోదరుడు నాని పై టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఎంపీగా గెలిచారు. దానిని తట్టుకోలేక రాజకీయాలనుంచి దూరమయ్యారు నాని.ప్రత్యేక పరిస్థితుల్లోనే కేశినేని నాని టిడిపికి దూరమయ్యారు. చంద్రబాబు విషయంలో ఆయన సానుకూలంగానే ఉండేవారు.

## పవన్ వర్సెస్ విజయ్

### లెక్కలు చూస్తున్న ప్యాన్స

కాకినాడ, మే 6,నిన్న తమిళనాడు లో ఎన్నికల ఫలితాలు బయటకు వచ్చినప్పటి నుండి సోషల్ మీడియా లో విజయ్ , పవన్ కళ్యాణ్ లను పోలుస్తూ నెటిజెన్స్ పవన్ కళ్యాణ్ పై విపరీతమైన ట్రోల్స్ వేయడం మొదలు పెట్టారు. ధైర్యం గా ఎన్నికల్లో ముందుకు వెళ్తే, విజయ్ కి వచ్చిన ఫలితాలు వస్తాయని, పవన్ కళ్యాణ్ తాను ముఖ్యమంత్రి అవ్వాలని ఎప్పుడూ పని చెయ్యలేదని , జగన్ పతనం కోసమే ఆయన పార్టీ ని పెట్టాడని, 2024



ఎన్నికల్లో చంద్రబాబు అరెస్ట్ అయ్యినప్పుడు ఏర్పడిన పొలిటికల్ స్పేస్ ని వాడుకొని , ఒక ప్రత్యామ్నాయం గా పవన్ కళ్యాణ్ ముందుకు వెళ్లుంటే ఆయనకు సీఎం అయ్యే అవకాశం ఉండేదని, కానీ ఆయన 15 ఏళ్ళ పాటు చంద్రబాబు ని సీఎం గా చూడాలని కోరుకుంటున్నాడని ఇలా చాలా మంది తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు, విశ్లేషించారు.కానీ రాజకీయ విశ్లేషకులు చెప్పేది ఏమిటంటే, తమిళనాడు లో పొలిటికల్ స్పేస్ గత పదేళ్ల నుండి ఉంది, సరైన సమయం చూసుకొని , అర్బన్ ఓటర్లను నమ్ముకొని విజయ్ రాజకీయాల్లోకి వచ్చాడు , అది ఆయనకు బాగా కలిసొచ్చింది. ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాలు అందుకు పూర్తిగా భిన్నం. తెలుగు దేశం పార్టీ , వైసీపీ పార్టీలకు సంస్థాగత ఓటు బ్యాంక్ 35 శాతం వరకు ఉంటుంది. కరుడుగట్టిన ఓటు బ్యాంకు అది, పవన్ కళ్యాణ్ కి ఎంత వేవ్ క్రియేట్ అయినా 20 నుండి 25 శాతం ఓటు బ్యాంక్ మాత్రమే వస్తుంది, టీడీపీ, వైసీపీ లలో ఎదో ఒక పార్టీ పూర్తిగా భూస్థాపితం అయితేనే పవన్ కళ్యాణ్ కి ఛాన్స్ ఉంటుంది, అప్పటి వరకు ఎదురు చూడక తప్పదని అంటున్నారు. 2024 ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ వేవ్ కారణంగా యూత్ ఓటర్లు కూటమి వైపు మొగ్గు చూపారు.పవన్ కళ్యాణ్ వేవ్ కారణంగా కచ్చితంగా 20 శాతం ఓటు బ్యాంక్ కూటమికి అదనంగా తోడైంది, భవిష్యత్తులో ఇలా మన ఆంధ్ర ప్రదేశ్ లో కూడా యువత మీద ఆధారపడి రాజకీయాలు వస్తాయి. అప్పుడు మాత్రమే పవన్ కళ్యాణ్ కి ఒక స్పేస్ ఏర్పడుతుందని అంటున్నారు విశ్లేషకులు. తమిళనాడు లో విజయ్ కి ఆ స్థాయి ఓటింగ్ రావడానికి కారణం , అర్బన్ ప్రాంతాల్లో ఉన్న యువత నే, అలాంటి యువత మనకు కూడా చాలామంది ఉన్నారు కానీ, అది ఒంటరిగా ఎన్నికల్లో పోటీ చేసి గెలిచేంత రేంజ్ లో కాదని అంటున్నారు. అలాంటి రోజు రావాలంటే పవన్ కళ్యాణ్ 2034 వరకు ఎదురు చూడక తప్పదని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

## నెల్లూరులో చకచకా మహానాడు ఏర్పాట్లు

నెల్లూరు మే 6, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు.. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని ఏటా నిర్వహించే పసుపు పండుగ 'టీడీపీ మహానాడు.' పార్టీలో దీనికి ప్రత్యేక స్థానం ఉంది. ఈ మహానాడును మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. ఒక్క కరోనా సమయంలోనే ఆన్‌లైన్ వేదికగా దీనిని నిర్వహించా రు. ఆ తర్వాత.. పలు జిల్లాల్లో దీనిని నిర్వహిస్తూ.. పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ! ఈనెల 29న అన్నగారి జయంతిని పురస్కరించుకుని నిర్వహించే మహానాడుకు రెండు ప్రత్యేకతలు ఉన్నాయి. 1) తాజాగా జాతీయ, రాష్ట్ర స్థాయిలో కొత్త నాయకత్వాన్ని ఎన్నుకోవడం. ఇప్పటికే వారితో ప్రమా ణం కూడా చేయించారు. ప్రస్తుతం వీరి ఆధ్వర్యంలోనే మహానాడును నిర్వహించాలని పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో యువత సెంట్రిక్‌గానే మహానాడును నిర్వహిం చేందుకు ప్రాధాన్యం ఇచ్చారు. మహిళలకు ప్రాధాన్యం: ఈ దఫా టీడీపీలో మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే కమిటీలలోనూ వారికి ప్రాధాన్యం ఇచ్చారు. మహానాడు వేదికగా.. మహిళా ప్రాతినిధ్యంపై కీలక ప్రకటన చేయనున్నారు. ఈ నేపథ్యంలో మహానాడుకు అత్యంత ప్రాధాన్యం పెరిగింది. మరో రెండున్నరేళ్లలో రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం కూడా రానున్న నేపథ్యం కూడా దీనికి తోడైంది. వేదిక మార్పు వెను.. ! వాస్తవానికి ఈ దఫా మహానాడును శ్రీకాకుళంలో నిర్వహించాలని భావించారు. దీనికి సంబంధించి టెక్క లి, ఎచ్చర్ల నియోజకవర్గాల్లో రెండు చోట్ల పలు ప్రాంతాలను కూడా పరిశీలించారు. అయితే.. అనూహ్యంగా ఈ వేదిక నెల్లూరుకు మారింది. శ్రీకాకుళం కడు దూరంగా ఉండడం.. కార్యకర్తలను ఎండలో అక్కడకు తరలించడం ఇబ్బందిగా ఉంటుందన్న నేపథ్యంలో వేదికను నెల్లూరుకు మార్చారు. అదేసమయంలో సీమలో పార్టీని బలోపేతం చేయాలన్న లక్ష్యం కూడా దీనికి కలిసి వచ్చింది. కాగా.. గత ఏడాది మహానాడును కడపలో నిర్వహించిన విషయం తెలిసిందే.

# కంటికి కనిపించని మృత్యుపాశం: మనం తాగే నీళ్లలో 'ట్రోజన్ హార్స్'?



కంటికి కనిపించని ఒక చిన్ని జీవి.. ఇప్పుడు ప్రపంచం మొత్తాన్ని వణికిస్తోంది. సాధారణంగా నీటిలోనో, మట్టిలోనో ఉండే ఈ ఏకకణ జీవి, మనిషి మెదడులోకి చేరితే ఇక మృత్యువుతో పోరాడాల్సిందే. ముఖ్యంగా 'మెదడు తినే అమీబా'గా పిలిచే ఈ సూక్ష్మజీవి సృష్టించే ముప్పుపై అంతర్జాతీయ శాస్త్రవేత్తలు తాజాగా గొంతెత్తారు. 2026 అసెంబ్లీ ఎన్నికలు – వన్ ఇండియాలో పూర్తి వివరాలు భూతాపం పెరగడం, పాతబడిన నీటి వ్యవస్థలు ఇప్పుడు సరికొత్త విపత్తుకు దారితీస్తున్నాయి. పర్యావరణ, ప్రజారోగ్య శాస్త్రవేత్తల బృందం వెల్లడించిన వివరాల ప్రకారం, ఫ్రీ-లివింగ్ అమీబే ప్రపంచవ్యాప్తంగా పెను ప్రమాదంగా మారుతున్నాయి. ఇవి కేవలం ప్రాణాంతక వ్యాధులను కలిగించడమే కాకుండా, ఇతర ప్రమాదకర సూక్ష్మక్రిములకు ఆశ్రయం కల్పించే 'సురక్షిత గృహాలు'గా మారుతున్నాయని పరిశోధకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరిన్ని కనుగొనండి ఒక సైలెంట్ కిల్లర్! అమీబాలు సాధారణంగా మట్టి, మంచినీరు, మానవ నిర్మిత నీటి వ్యవస్థల్లో నివసించే ఏకకణ జీవులు. వీటిలో చాలా వరకు హానికరం కానప్పటికీ, కొన్ని జాతులు మాత్రం మనుషుల ప్రాణాల మీదకు తెస్తాయి. ముఖ్యంగా అనే రకం, కలుషిత నీటి ద్వారా ముక్కులోకి చేరి, నేరుగా మెదడుకు చేరుతుంది. అక్కడ వేగంగా సంక్రమణను కలిగించి, మెదడు కణజాలాన్ని నాశనం చేస్తుంది. అందుకే దీనికి 'మెదడు తినే అమీబా' అనే పేరు వచ్చింది. ఇవి ఎంత ప్రాణాంతకమైనవంటే? ట్రోజన్ హార్స్ ప్రభావం: ప్రమాదం రెట్టింపు! శాస్త్రవేత్తలను కలవరపరుస్తున్న ప్రధాన అంశం ఈ అమీబాల స్థితిస్థాపకత. ఇవి అధిక ఉష్ణోగ్రతలను, క్లోరిన్ వంటి శక్తివంతమైన క్రిమిసంహారకాలను కూడా తట్టుకుని జీవించగలవు. ఇక్కడే అసలు ప్రమాదం దాగి ఉంది. ఇవి ఇతర హానికర బ్యాక్టీరియా మరియు వైరస్‌లకు ఆశ్రయమిస్తూ ఒక 'ట్రోజన్ హార్స్'లా పనిచేస్తాయి. అమీబా లోపల దాక్కున్న ఈ వ్యాధికారకాలు క్రిమిసంహారకాల నుండి రక్షించబడి, తాగునీటి వ్యవస్థల్లో సులభంగా వ్యాప్తి చెందుతాయి. ఈ ప్రక్రియ యాంటీబయాటిక్ నిరోధకతను పెంచి, చికిత్సను మరింత కష్టతరం చేసే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.మునగ గింజల పవర్ చూశారా? ముప్పు పెరుగుతోంది.. పరిష్కారం ఏంటి? గ్లోబల్ వార్మింగ్ కారణంగా నీటి ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో, వెచ్చని వాతావరణంలో పెరిగే ఈ అమీబాలు గతంలో అరుదుగా కనిపించిన ప్రాంతాలకు కూడా వ్యాపిస్తున్నాయి. ముఖ్యంగా వినోద కార్యక్రమాల కోసం ఉపయోగించే నీటి ద్వారా ఇవి వేగంగా విస్తరిస్తున్నట్లు గుర్తించారు. ఈ ముప్పును ఎదుర్కోవడానికి శాస్త్రవేత్తలు 'వన్ హెల్త్' విధానాన్ని సిఫార్సు చేస్తున్నారు. అంటే మానవ ఆరోగ్యం, పర్యావరణం మరియు నీటి నిర్వహణ నిపుణులు సమన్వయంతో పనిచేయాలని వారు కోరుతున్నారు. చివరగా, అమీబాలు కేవలం మెడికల్ సమస్య మాత్రమే కాదు, అవి ప్రజారోగ్యం మరియు పర్యావరణ కూడలిలో ఉన్న సవాలు. నీటి వ్యవస్థలను మెరుగుపరచడం, అధునాతన నీటి శుద్ధీకరణ సాంకేతికతలను అందుబాటులోకి తేవడం ద్వారా మాత్రమే ఈ కంటికి కనిపించని శత్రువును జయించగలమని శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు.

# "మామిడికాయ పులిహోర".. ఇలా చేస్తే టేస్ట్ నెక్స్ట్ లెవెల్ అంతే..!

వేసవి సీజన్‌లో మామిడికాయ అంటేనే నోరూరుతుంది. మరి మామిడికాయతో పప్పు, పచ్చడి చేసుకోవడం చూస్తుంటాం.. ఇంకొంతమంది మామిడికాయతో పులిహోర కూడా చేసుకుంటారు. అయితే చాలా మందికి టేస్ట్ సరిగా రాదు.. పులుపుగానో చప్పగానో అవుతుంది. అయితే ఫర్ ఫెక్ట్ కొలతలతో మామిడికాయ పులిహోర చేస్తే ఆ టేస్ట్ అద్భుతంగా ఉంటుంది. మరి సూపర్ టేస్టీ మామిడికాయ పులిహోరను ఎలా తయారు చేసుకోవాలి..? కావాల్సిన పదార్థాలు ఏంటి..? తక్కువ పదార్థాలతో ఈ వంటకాన్ని ఎలా తయారు చేయాలి..? మామిడికాయ పులిహోర తయారీకి కావాల్సిన పదార్థాలు చూస్తే.. వండిన అన్నం ఒక కిలో, పచ్చిమామిడికాయ తురుము ఒకటిన్నర కప్పు, వేరుశనగ పప్పు ఒక కప్పు, శనగపప్పు, మినప్పప్పు తలో ఒక టేబుల్ స్పూన్, ఆవాలు ఒక టేబుల్ స్పూన్, పసుపు పొడి ఒక టేబుల్ స్పూన్, జీలకర్ర ఒక టేబుల్ స్పూన్, ఇంగువ అర టేబుల్ స్పూన్, కరివేపాకు నాలుగు రెబ్బలు, ఉప్పు తగినంత, పచ్చిమిర్చి నాలుగు నుంచి ఐదు చీల్చినవి, బెల్లం తురుము కొద్దిగా, ఎండుమిర్చి నాలుగు, నూనె అర కప్పు తీసుకోవాలి. మామిడికాయ పులిహోర తయారీ విధానం చూస్తే.. ముందుగా పచ్చిమామిడికాయను శుభ్రంగా కడిగి, తొక్క తీసి సన్నగా తురుముకోవాలి. దాన్ని పక్కనపెట్టుకోవాలి. ఇప్పుడు వండిన అన్నం చల్లారిన తర్వాత, అందులో కొద్దిగా ఉప్పు, పసుపు అలాగే కరివేపాకు వేయాలి. ఆ మిశ్రమాన్ని బాగా కలపాలి. ఇప్పుడు ఒక బాణలిలో నూనె వేడి చేసి అందులో ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి, పచ్చిమిర్చి, కరివేపాకు, పల్లీలు, పప్పులను వేసి వేయించుకోవాలి. మరిన్ని కనుగొనండి మనీ మేనేజ్‌మెంట్ క్రీడా వార్తలు వీడియో కంటెంట్ జ్యోతిష్య సేవలు ఆరోగ్య చిట్కాలు ఇప్పుడు ఈ తాలింపులో మామిడికాయ తురుము వేసి, మామిడికాయ తురుమును పచ్చి వాసన పోయేంత వరకూ వేయించుకోవాలి. అలాగే అందులో బెల్లం తురుము కూడా కలిపి నూనె పైకి తేలేంత వరకూ వేయించుకోవాలి. దాంతో మామిడికాయ తురుము సిద్ధం అవుతుంది. ఇప్పుడు ఉడికిన మామిడికాయ మిశ్రమాన్ని చల్లారిన అన్నంలో వేసి బాగా కలుపుకోవాలి. ఆ మిశ్రమం మొత్తం అన్నంలో బాగా కలిసేలా చూసుకోవాలి. ఇప్పుడు రుచికి సరిపడా ఉప్పు, మామిడికాయ పులుపు సరిచూసుకోవాలి. అలా మామిడికాయ పులిహోరను ఒక గంటపాటు పక్కన పెట్టుకోవాలి. అంతే సూపర్ టేస్టీ మామిడికాయ పులిహోర రెడీ అయినట్టే..




# చింత చిగురు పప్పు.. ఇదొక్కటి యాడ్ చేస్తే టేస్ట్ మామూలుగా ఉండదు..!

సమ్మర్ లో చింత చిగురు దొరుకుతుంది. వేసవిలో చికెన్, మటన్ లాంటివి కాకుండా సులభంగా జీర్ణం అయ్యే వంటలను తినేందుకు చాలామంది ఆసక్తి చూపిస్తుంటారు. అయితే సమ్మర్ లో చింత చిగురుతో పప్పు చేసుకుంటే చాలా అద్భుతంగా ఉంటుంది. చింత చిగురు పప్పు రుచి మాటల్లో వర్ణించలేని విధంగా ఉంటుంది. ఇది చేసుకోవడం కూడా చాలా సులభం. మరి సూపర్ టేస్టీ చింత చిగురు పప్పు తయారీ విధానం ఇక్కడ చూడండి.. కావాల్సిన పదార్థాలు.. తయారీ విధానం.. 2026 అసెంబ్లీ ఎన్నికలు – వన్ ఇండియాలో పూర్తి వివరాలు చింత చిగురు పప్పు తయారీ కోసం కావాల్సిన పదార్థాలు చూస్తే కందిపప్పు ఒక కప్పు, చింత చిగురు అర కప్పు, పసుపు అర టీ స్పూన్, ఉప్పు, కారం రుచికి సరిపడా, పోపు దినుసులు ఒక టేబుల్ స్పూన్, ఇంగువ చిటికెడు, ఎండుమిర్చి రెండు లేదా మూడు, వెల్లుల్లి రేకులు రెండు టేబుల్ స్పూన్ లు, నూనె రెండు టేబుల్ స్పూన్ లు తీసుకోవాలి. ఇప్పుడు చింత చిగురు పప్పు తయారీ విధానం చూస్తే ముందుగా ఒక స్టవ్ ఆన్ చేసి కుక్కర్ లో కందిపప్పు, చింత చిగురు, పసుపు అలాగే తగినన్ని నీళ్లు పోసి మెత్తగా ఉడికించుకోవాలి. ఇప్పుడు ఉడికించుకున్న పప్పును పప్పు గుత్తితో మెత్తగా రుబ్బుకోవాలి. మరిన్ని కనుగొనండి ఉఆ తర్వాత వేరొక గిన్నె తీసుకోవాలి. అందులో నూనె పోసి వేడి చేయాలి. అందులో పోపు దినుసులు, ఇంగువ, వెల్లుల్లి రేకులు, ఎండు మిర్చి వేసి వేయించుకోవాలి. ఇప్పుడు వేగిన పోపులో రుబ్బిన పప్పు, ఉప్పు, కారం వేసి బాగా కలపాలి. అలా మరో రెండు నుంచి మూడు నిమిషాల పాటు ఉడికించుకోవాలి. చివరగా ఆ మిశ్రమంలో కొత్తిమీర వేస్తే సరి.. సూపర్ టేస్టీ చింత చిగురు పప్పు రెడీ అయినట్టే.. వేడి వేడి అన్నంలోకి ఈ పప్పు సూపర్ టేస్టీగా ఉంటుంది.



# 'డయాబెటిక్ ఫుట్' సమస్యకు.. కొత్త 'సొల్యూషన్'



డయాబెటిక్ ఫుట్ సమస్యతో బాధపడేవారికి, అత్యంత సంక్లిష్టమైన ఎముక ఇన్ఫెక్షన్ల నివారణకు ఉపయోగపడే 'సెరామెంట్ జి' అనే అత్యాధునిక ఎముక పునరుత్పత్తి విధానాన్ని అపోలో ఆస్పత్రి దేశంలో తొలిసారి అందుబాటులోకి తెచ్చింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రిలో జరిగిన కార్యక్రమంలో ఈ పరిజ్ఞానాన్ని ఆవిష్కరించారు. సెరామెంట్ జి అనేది.. ఒకరకమైన సిరామిక్ సొల్యూషన్. స్వీడన్‌కు చెందిన బోన్ సపోర్ట్ అనే సంస్థ దీన్ని అభివృద్ధి చేసింది. ఎముక దెబ్బ తిన్నప్పుడు, తొలగించినప్పుడు.. ఆ ప్రదేశంలో ఈ సొల్యూషన్‌ను ఇంజెక్ట్ చేస్తే కొత్త ఎముక పెరగడానికి ఇది దోహదం చేస్తుంది. అలాగే, ఇందులో ఉండే యాంటీబయాటిక్ ఔషధం (జెంటామైసిన్.. 'సెరామెంట్ జి'లో జి అంటే జెంటామైసినే. అదే సెరామెంట్ వి అని ఉంటే.. అందులో వ్యాంకోమైసిన్ అనే యాంటీబయాటిక్ ఉంటుంది).. నేరుగా ప్రభావిత ప్రాంతంలోనే పనిచేసి, ఇన్ఫెక్షన్‌ను వేగంగా తగ్గిస్తుంది. మధుమేహ బాధితుల్లో ఎక్కువగా కనిపించే సమస్య డయాబెటిక్ ఫుట్. అంటే దీర్ఘకాలంపాటు రక్తంలో చక్కెరస్థాయిలు అధికంగా ఉండడం వల్ల పాదాల్లోని రక్తనాళాలు, నరాలు దెబ్బతింటాయి. దీనివల్ల స్పర్శ తగ్గుతుంది. పాదాలకు దెబ్బతగిలినా, ముల్లు గుచ్చుకున్నా నొప్పి అంతగా తెలియదు. అదే సమయంలో.. రక్తనాళాలు, నరాలు దెబ్బతింటం వల్ల పాదాలకు రక్త ప్రసరణ తగ్గుతుంది. ఫలితంగా ఏదైనా గాయం అయితే అది ఒక పట్టాన మానదు. యాంటీబయాటిక్ మందులు వేసుకున్నా అది రక్తం ద్వారా.. కాలికిగాయం అయిన ప్రదేశం దాకా సరిగ్గా వెళ్లదు. ఫలితంగా, ఇన్ఫెక్షన్ పెరిగి, అది ఎముక వరకూ సోకి.. ఆ భాగం వరకూ తొలగించాల్సిన (యాంప్యుటేట్ చేయాల్సిన) పరిస్థితి వస్తుంది.అలాంటి సందర్భాల్లోనే సెరామెంట్ జి పనికొస్తుంది. అలా తొలగించిన ఎముక భాగంలో ఈ సొల్యూషన్‌ను ఇంజెక్ట్ చేస్తే.. యాంటీ బయాటిక్ మందు ఇన్ఫెక్షన్‌ను తగ్గిస్తుంది. సెరామిక్ పదార్థం మళ్లీ కొత్త ఎముక పెరిగేలా చేస్తుంది. గ్యాంగ్రీన్ వల్ల కుళ్లిన కణజాలాన్ని తొలగించి, ఆ భాగంలో దీన్ని ఇంజెక్ట్ చేస్తే.. ఇన్ఫెక్షన్ ఎముక దాకా వెళ్లకుండా నివారిస్తుంది. మధుమేహ బాధితులకు, ఎముక ఇన్ఫెక్షన్లతో బాధపడేవారికి ఎంతగానో ఉపయోగపడే ఈ సొల్యూషన్‌కు సంబంధించి మంగళవారం జూబ్లీహిల్స్ అపోలోలో వైద్యులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. లండన్‌లోని కింగ్స్ కాలేజ్ హాస్పిటల్‌కు చెందిన ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణుడు ప్రొఫెసర్ వేణు కవర్తపు నేతృత్వంలో కెడవరిక్ వర్క్ షాప్, లైవ్ సర్జరీలు, అకడమిక్ సెషన్లు నిర్వహించారు. డయాబెటిస్‌కు సంబంధించిన ఎముక ఇన్ఫెక్షన్లు చాలా క్లిష్టమైనవని.. కాళ్లకు ఏవైనా గాయాలైనా, చాలా మంది బాధితులు ఆలస్యంగా తమ వద్దకు వస్తారని.. ఈ కొత్త చికిత్స ద్వారా వారికి త్వరగా చికిత్స అందించి, వారి కాళ్లను రక్షించవచ్చని అపోలో ఆస్పత్రుల జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీత రెడ్డి వివరించారు. బహుళ దశల శస్త్రచికిత్సలకు బదులుగా ఈ విధానంలో ఒకే దశలో చికిత్స అందించవచ్చని ప్రొఫెసర్ డాక్టర్ వేణు కవర్తపు తెలిపారు. ఇన్ఫెక్షన్‌ను నియంత్రించడంతోపాటు.. ఎముక పునర్నిర్మాణం చేయగలగడం ఈ విధానం ప్రత్యేకత అని, దీంతో మళ్లీ మళ్లీ శస్త్రచికిత్సలు చేయాల్సిన అవసరం తగ్గుతుందని వెల్లడించారు. విదేశాల్లో ఇప్పటికే విస్తృతంగా వినియోగంలో ఉన్న ఈ సాంకేతికత ఇప్పుడు భారతదేశంలో కూడా అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ కొత్త చికిత్స ద్వారా యాంప్యుటేషన్ల సంఖ్య తగ్గుతుందని, బాధితులు ఆస్పత్రిలో ఎక్కువ రోజులు ఉండాల్సిన అవసరం ఉండదని వివరించారు.


# పెరుగుతోన్న ఈ-సిగరెట్ల వినియోగం

భారతదేశంలో ఈ-సిగరెట్ల వినియోగం మళ్లీ పెరుగుతున్నట్లు ఒక తాజా అధ్యయనం వెల్లడించింది. లోకల్ సర్కిల్స్ నిర్వహించిన ఈ సర్వేలో దేశవ్యాప్తంగా 30,000 మందికి పైగా పాల్గొన్నారు. సర్వే ప్రకారం.. దేశంలో విచ్చలవిడిగా ఈ-సిగరెట్ల వినియోగం ఉందని సుమారు 22 శాతం మంది తెలిపారు. ముఖ్యంగా, కార్పొరేట్ కార్యాలయాల పరిసరాల్లో ఈ సిగరెట్లు ఎక్కువగా వినియోగిస్తున్నట్లు 52 శాతం మంది వెల్లడించారు.అదే విధంగా, 39 శాతం మంది రెస్టారెంట్లు, క్లబ్‌లు, ప్రైవేట్ పార్టీల్లో, 34 శాతం మంది వీధుల్లో, 19 శాతం మంది పాఠశాలలు, కళాశాలల సమీపంలో ఈ-సిగరెట్ల వాడకం కనిపించిందని పేర్కొన్నారు. 2019లో భారత ప్రభుత్వం ఈ-సిగరెట్లపై పూర్తిగా నిషేధం విధించింది. ఆరోగ్యానికి ఇవి హానికరమని, ముఖ్యంగా యువతలో నికోటిన్ వ్యసనం పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరించారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, 2022 నుంచి ఇప్పటివరకు కనీసం 350 సార్లు ఈ నిషేధం ఉల్లంఘించారు. అయితే అసలు సంఖ్య ఇంకా ఎక్కువగా ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారు.

**యువతపై ప్రభావం** పాఠశాలలు, కళాశాలల సమీపంలో ఈ-సిగరెట్ల వినియోగం కనిపించడం అత్యంత ఆందోళన కలిగిస్తోంది. ఈ వయసు వారు త్వరగా అలవాట్లకు లోనవుతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ-సిగరెట్లపై నిషేధం ఉన్నప్పటికీ, వాటి వినియోగం పూర్తిగా తగ్గలేదు. కఠినమైన అమలు, ప్రజల్లో అవగాహన పెంచడం చాలా అవసరమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా యువతను ఈ అలవాట్ల నుంచి దూరంగా ఉంచడం అత్యంత ముఖ్యమని చెబుతున్నారు.



# చింతచిగురు ఎండు రొయ్యల కూర.. ఇలా వండితే పండుగే!



ఆరోగ్యం బాగుండాలి అంటే మంచి ఆహారం తినాలి. ఆ ఆహారం పోషకాలు ఉన్నది కావాలి. అటువంటి ఆహారాలలో చింతచిగురు ఎండురొయ్యలు కూర ఒకటి. చింతచిగురు ఎండు రొయ్యల కూర? ఆంధ్ర స్టైల్‌లో చాలా రుచిగా ఉండే వంటకం. 2026 అసెంబ్లీ ఎన్నికలు – వన్ ఇండియాలో పూర్తి వివరాలు కావలసిన పదార్థాలు: ఎండు రొయ్యలు (శుభ్రం చేసినవి) ? 250 గ్రా చింతచిగురు (తాజాగా) ? 1 కప్పు ఉల్లిపాయలు ? 2 (సన్నగా తరిగినవి) టమాటాలు ? 2 (తరిగినవి) పచ్చిమిర్చి ? 3-4 అల్లం వెల్లుల్లి పేస్ట్ ? 1 టీస్పూన్ కారం ? 1 టీస్పూన్ పసుపు ?ౖ టీస్పూన్ ఉప్పు ? తగినంత ధనియాల పొడి ? 1 టీస్పూన్ నూనె ? 2 టేబుల్ స్పూన్లు కరివేపాకు ? కొద్దిగా కొత్తిమీర ? అలంకరణకు మరిన్ని కనుగొనండి సినిమా గాసిప్స్ తెలుగు భాషా పాఠాలు సైన్స్ టెక్నాలజీ అంతర్జాతీయ వార్తలు క్రీడా వార్తలు తయారీ విధానం: ముందుగా ఎండు రొయ్యలను శుభ్రం చేసి కొద్దిగా నీళ్ళలో వేసి కడిగి, గట్టిగా పిండి, నీళ్ళు లేకుండా చేసి పక్కన పెట్టాలి.పాన్‌లో నూనె వేసి వేడి అయ్యాక ఉల్లిపాయలు, పచ్చి మిర్చి వేసి అవి వేగే దాకా కలుపుకోవాలి, తర్వాత అందులో అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి వాసన పోయే వరకు కలపాలి.టమాటాలు వేసి మెత్తగా అయ్యే వరకు ఉడికించాలి.ఇప్పుడు కారం, ఉప్పు, పసుపు వేసి కలపాలి. ఖనీలివతీవట ఃఎ ఇలా వండితే చింత చిగురు ఎండు రొయ్యలు సూపర్ టేస్ట్ ఎండు రొయ్యలు వేసి బాగా కలిపి 5 నిమిషాలు మూత పెట్టి వండాలి. చివరగా చింతచిగురు వేసి బాగా కలిపి 5-7 నిమిషాలు ఉడికించాలి. కూర కాస్త గట్టిగా అయ్యాక స్టవ్ ఆఫ్ చేసి కొత్తిమీరతో అలంకరించాలి.ఈ కూర వేడి వేడి అన్నం లేదా జొన్న రోటీతో తింటే చాలా రుచిగా ఉంటుంది. వేసవిలో ముఖ్యంగా ఏప్రిల్ , మేనెలల్లో చింత చిగురు బాగా దొరుకుతుంది. దీంతో ఇలా ఎండు రొయ్యలు కలిపి వండి తిని చూడండి.. దీనిని మీరు అసలే వదిలిపెట్టరు.




# ఫిట్‌నెస్ విషయంలో కోహ్లీ సాయం తీసుకోవాలి.. సంజూకి సంజయ్ మంజ్రేకర్ సలహా




ఐపీఎల్ 2026 ఆరంభంలో వరుసగా పరాభవాలు చవి చూసిన చెన్నై సూపర్ కింగ్స్.. క్రమంగా పుంజుకుని ప్లే ఆఫ్స్ రేసులోకి వచ్చేసింది. మంగళవారం ఢిల్లీ క్యాపిటల్స్‌ను సీఎస్కే చిత్తుగా ఓడించింది. స్టార్ బ్యాటర్ సంజు శాంసన్ అద్భుత ప్రదర్శనలతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషిస్తూ వస్తున్నాడు. ఈ సీజన్‌లో ఇప్పటికే రెండు సెంచరీలు బాదేసిన సంజు.. ఢిల్లీపై 87 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. సంజు క్రీజులో ఉంటే సీఎస్కేకి ఓటమి ఉండదంటూ సోషల్ మీడియాలో అతడిపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్.. సంజు ఆటతీరుపై స్పందించాడు. అతడికి పలు కీలక సూచనలు చేశాడు.'సంజు శాంసన్.. చెన్నై విజయాల్లో ముఖ్య పాత్ర అతడిదే. ఇప్పటికే కెరీర్‌లో కీలక దశలో ఉన్నాడు. అతడు దీర్ఘకాలం క్రికెట్‌లో కొనసాగాలంటే ప్రతిభతో పాటు ఫిట్‌నెస్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఫిట్‌నెస్ విషయంలో సంజు.. కోహ్లీ సాయం తీసుకోవాలి. 37 ఏళ్ల వయసులోనూ కోహ్లీ.. చాలా ఫిట్‌గా ఉన్నాడు. అదే దూకుడును ఇప్పుడు కూడా కొనసాగిస్తున్నాడు. బరిలోకి దిగాడంటే పరుగుల వేటను ఆపడు. తన సుదీర్ఘ కెరీర్‌లో కోహ్లీ ఫిట్‌నెస్‌కు చాలా ప్రాధాన్యం ఇచ్చాడు. సంజు కూడా క్రికెట్‌లో ఎక్కువ కాలం కొనసాగాలంటే కోహ్లీ సాయం తీసుకోవాలి. ఫిట్‌నెస్ సీక్రెట్‌ను అడిగి తెలుసుకోవాలి. ప్రతిభ ఎంత ఉన్నా.. ఆటకు శరీరం సహకరించాలి. సంజు వికెట్ కీపర్‌గానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. 20 ఓవర్లు కీపింగ్ చేస్తూ.. బ్యాటింగ్‌లో రాణించాల్సి ఉంటుంది. ఇందుకు ఫిట్‌నెస్ కీలకం' అని సంజుకి సంజయ్ మంజ్రేకర్ సలహా ఇచ్చాడు.ఇదిలా ఉంటే, ఈ సీజన్‌లో సంజు శాంసన్ 10 మ్యాచ్‌లు ఆడి 402 పరుగులు చేశాడు. అందులో ఒక హాఫ్ సెంచరీ, రెండు సెంచరీలు ఉన్నాయి. మరోవైపు ఆర్సీబీ తరఫున విరాట్ కోహ్లీ 9 మ్యాచ్‌లు ఆడి 379 పరుగులు చేశాడు. ఇందులో 3 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే ఢిల్లీపై విజయంతో ఐదు మ్యాచ్‌లు గెలిచిన సీఎస్కే పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో కొనసాగుతోంది.

# ఐపీఎల్ 2026: ప్లే ఆఫ్స్ వేదికలు ప్రకటించిన బీసీసీఐ.. ఫైనల్ మ్యాచ్ ఎక్కడంటే?



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. ఇప్పటికే సగానికి పైగా మ్యాచ్‌లు ముగిశాయి. ఈ నేపథ్యంలో ఈ సీజన్‌కు సంబంధించి ప్లే ఆఫ్స్ మ్యాచ్‌ల వేదికలను బీసీసీఐ బుధవారం అధికారికంగా ప్రకటించింది. దీంతోపాటు ఫైనల్ పోరుకు బెంగళూరు కాకుండా.. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌ను వేదికగా చేస్తూ ప్రకటన విడుదల చేసింది. దీంతో ఫైనల్ మ్యాచ్ వేదికపై కొనసాగుతోన్న అనిశ్చితికి బ్రేక్ పడినట్లు అయింది. ఈసారి దక్షిణ భారతంలో ఒక్కనాకౌట్ మ్యాచ్ నిర్వహణకు కూడా అవకాశం లేకుండా పోయింది. ప్లే ఆఫ్స్ మ్యాచ్‌లకు రెండు వేదికలను మాత్రమే బీసీసీఐ కేటాయించింది. మే 24తో లీగ్ స్టేజ్ మ్యాచ్‌లు ముగియనున్నాయి.'ఫైనల్ పోరుకు తొలుత బెంగళూరును నిర్ణయించారు. అయితే మా నిర్దేశిత మార్గదర్శకాలు, నిబంధనల పరిధికి లోబడేలా లోకల్ అసోసియేషన్, అధికారుల రిక్వైర్‌మెంట్స్ లేకపోవడంతో వేదికను అహ్మదాబాద్‌కు మార్చడం జరిగింది' అని బీసీసీఐ పేర్కొంది. లీగ్ స్టేజ్ ముగిసే సరికి పాయింట్ల పట్టికలో టాప్ 4లో ఉన్న జట్లు ప్లే ఆఫ్స్‌లో తలపడతాయి. తొలి రెండు స్థానాల్లోని జట్లు మొదటి క్వాలిఫయర్ ఆడతాయి. అందులో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. ఓడిన టీమ్‌కు మరో అవకాశం ఉంటుంది. మూడు, నాలుగు స్థానాల్లో ఉండే జట్లు ఎలిమినేటర్‌లో తలపడతాయి. అందులో గెలిచిన జట్టు రెండో క్వాలిఫయర్‌కు అర్హత సాధిస్తుంది. క్వాలిఫయర్ 1లో ఓడిన జట్టుతో ఎలిమినేటర్ విజేత ఢీ కొడుతుంది. ఇందులో గెలిచిన జట్టు ఫైనల్‌కు చేరుకుంటుంది. అక్కడ ఎవరైతే విజయం సాధిస్తారో ఐపీఎల్ 2026 కప్పు వారి సొంతమవుతుంది.

# సంజూ శాంసన్ మా జట్టుకు వెన్నుముక: రుతురాజ్




ఐపీఎల్ 2026లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్ విజయం సాధించింది. సంజు శాంసన్ 87 పరుగులతో సీఎస్కే విజయంలో కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ అనంతరం సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మాట్లాడుతూ.. ఈ విజయం వెనుక ఉన్న అసలు కారణాలను వెల్లడించాడు. జట్టును విజయతీరాలకు చేర్చిన సంజు శాంసన్‌పై గైక్వాడ్ ప్రశంసల జల్లు కురిపించాడు.రుతురాజ్ గైక్వాడ్ మాట్లాడుతూ..'సంజు వంటి నిలకడైన ఆటగాడు జట్టులో ఉండటం మా అదృష్టం. అతడు జట్టుకు వెన్నెముక వంటివాడు. వరల్డ్ కప్ 2026లో చూపించిన అద్భుత ప్రదర్శనను ఇక్కడ కూడా కొనసాగించడం విశేషం. ఈ సీజన్‌లో ఇప్పటికే రెండు సెంచరీలు బాదిన సంజు.. ఈ కఠినమైన పిచ్‌పై 52 బంతుల్లో 87 పరుగులు చేసి అజేయంగా నిలవడం సంతోషంగా ఉంది. ఓపెనర్లు త్వరగా ఔట్ అయినప్పటికీ సంజు ఉన్నాడనే భరోసా మ్యాచ్‌ను గెలిపించింది' అని రుతురాజ్ ప్రశంసించాడు.నిన్న మ్యాచ్ జరిగిన అరుణ్ జైట్లీ స్టేడియం పిచ్‌పై స్పందిస్తూ.. బ్యాటింగ్‌కు ఇది ఏమాత్రం అనుకూలంగా లేదని రుతురాజ్ అభిప్రాయపడ్డాడు. ఢిల్లీ జట్టు ప్రారంభంలోనే 5 వికెట్లు కోల్పోయినా రిజ్వీ, స్టబ్స్ పోరాడి 155 పరుగులు చేయడం అద్భుతమన్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ మరింత స్కోరు చేయకుండా కట్టడి చేయడంలో సీఎస్కే బౌలర్లు సక్సెస్ అయ్యారని ప్రశంసించాడు. జట్టు సమష్టిగా రాణించడం వల్లే ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే కట్టడి చేయగలిగామని రుతురాజ్ పేర్కొన్నాడు. కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్, తాను సీజన్ ప్రారంభం నుంచే సానుకూల దృక్పథంతో ఉన్నామని, ఇప్పుడు జట్టు మొత్తం ఒకే తాటిపైకి వచ్చి రాణించడం సంతోషంగా ఉందని రుతురాజ్ తెలిపాడు.

## నితీశ్ రాణా ఔట్‌పై సోషల్ మీడియాలో వార్.. అసలేం జరిగిదంటే.?

ఐపీఎల్( 2026లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్ విజయం సాధించింది. సంజు శాంసన్ 87 పరుగులతో సీఎస్కే విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరోవైపు ఇదే మ్యాచ్‌లో ఓ వివాదం చోటుచేసుకుంది. ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్ నితీశ్ రాణా ఔటైన తీరు క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే...టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆరంభంలోనే భారీ షాక్ తగిలింది. ఓపెనర్లు పాథుమ్ నిస్సాంక, కేఎల్ రాహుల్ వరుస ఓవర్లలో పెవిలియన్‌కు చేరారు. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన నితీశ్ రాణా ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. బ్యాటింగ్‌కు కఠినంగా ఉన్న పిచ్‌పై రాణా ఆచితూచి ఆడుతూ క్రీజులో నిలదొక్కునేలా కన్పించాడు. ఈ క్రమంలో 10 ఓవర్ వేసిన నూర్ అహ్మద్ బౌలింగ్‌లో మూడో బంతికి స్వీప్ షాట్ ఆడబోయి డీప్ ఫైన్ లెగ్ ఫీల్డర్‌కు రాణా చిక్కాడు.రాణా బంతిని షాట్ ఆడే క్రమంలోనే ఒక్కసారిగా వికెట్లపై ఉన్న బెయిల్స్ కింద పడిపోయాయి. దీంతో నితీశ్ హిట్ వికెట్ అయ్యాడని అంతా భావించారు. అయితే బ్యాట్, బంతి తగలకుండానే బెయిల్స్ పడిపోయాయి. రిప్లేలో చూస్తే బలమైన గాలులు కారణంగా బెయిల్స్ కింద పడిపోయినట్లు స్పష్టమైంది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. నితీశ్ ఔట్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. స్టంప్స్ కింద పడిపోయాయి కాబట్టి బంతిని డెడ్ బాల్‌గా ప్రకటించాల్సిందని కొందరు అభిప్రాయపడుతున్నారు.బ్యాటర్ దృష్టి మరల్చే విధంగా ఏదైనా అవాంతరం ఏర్పడినప్పుడు డెడ్‌బాల్‌గా అంపైర్‌గా ప్రకటిస్తారు. అంతేకాకుండా బంతి డెలివరీ అయ్యే ఆఖరి క్షణంలో బ్యాటర్ పక్కకు తప్పుకొన్న డెడ్ బాల్‌గా ప్రకటిస్తారు.



# ఐపీఎల్ 2026 ఫైనల్ అహ్మదాబాద్‌లో.. రెండు వేదికల్లో ప్లేఆఫ్ మ్యాచ్‌లు



న్యూఢిల్లీ: ఈ యేటి ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్‌ను అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో నిర్వహించనున్నారు. ప్లే ఆఫ్ గేమ్స్‌కు చెందిన వేదికల వివరాలను కూడా ఇవాళ బీసీసీఐ రిలీజ్ చేసింది. మే 31వ తేదీన .. ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌ను అహ్మదాబాద్‌లో నిర్వహించనున్నారు. ఇక క్వాలిఫయర్ 1 మ్యాచ్‌ను ధర్మశాలలో, మరో రెండు ప్లేఆఫ్ మ్యాచ్‌లను న్యూ చండీఘడ్‌లో నిర్వహించనున్నట్లు బీసీసీఐ వెల్లడించింది. 2022, 2023 సీజన్లకు చెందిన ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ అహ్మదాబాద్‌లో జరిగిన విషయం తెలిసిందే. క్వాలిఫయర్ 1 మ్యాచ్‌ను మే 26వ తేదీన నిర్వహించనున్నారు. లీగ్‌లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు ఈ మ్యాచ్‌ను ఆడనున్నాయి. ధర్మశాలలోని హెచ్‌పీసీఏ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది. ఇక మే 27వ తేదీన మూడు, నాలుగవ స్థానాల్లో నిలిచిన జట్ల మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరుగుతుంది. న్యూ చండీఘడ్‌లోని కొత్త స్టేడియంలో మ్యాచ్‌ను నిర్వహించనున్నారు. ఇక ఇదే వేదికపై మే 29వ తేదీన క్వాలిఫయర్ 1 మ్యాచ్‌ను నిర్వహిస్తారు

# ట్రావిస్, అభిషేక్‌లకు బౌలింగ్ చేయాలంటే ఆ స్టార్ బౌలర్‌కు భయం!




ఐపీఎల్ 2026లో భాగంగా సన్ రైజర్స్ హైదరాబాద్‌తో పంజాబ్ కింగ్స్ తలపడనుంది. ఉప్పల్ వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ ఫలితం.. ప్లే ఆఫ్స్‌పై ను ప్రభావితం చేసే అవకాశాలు లేకపోలేదు. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ బంగర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. పంజాబ్ కింగ్స్ బౌలర్ యుజ్వేంద్ర చాహల్ ఫామ్ పై ఆందోళన వ్యక్తం చేశాడు. చాహల్‌ను పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఆచితూచి వాడుతున్నాడని పేర్కొన్నాడు.చాహల్‌ను రూ.18 కోట్లకు పంజాబ్ కింగ్స్ కొనుగోలు చేసింది. ఈ ఖరీదైన బౌలర్ ఎడమచేతి వాటం బ్యాటర్లను ఎదుర్కొనడంలో ఇబ్బంది పడుతున్నాడు. దీంతో ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ వంటి లెఫ్ట్ హ్యాండర్స్ ఉన్న సన్ రైజర్స్ హైదరాబాద్‌పై చాహల్‌ను ప్రయోగించడానికి అయ్యర్ పెద్దగా ఇష్ట పడకపోవచ్చని సంజయ్ బంగర్ వ్యాఖ్యానించాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌ల్లో శివమ్ దూబేకు వ్యతిరేకంగా చాహల్‌ను అయ్యర్ బౌలింగ్‌కు దించలేదని ఈ సందర్భంగా గుర్తుచేశాడు. ఇద్దరు ఎడమచేతి వాటం బ్యాటర్లు క్రీజులో ఉన్నప్పుడు చాహల్ పరుగుల సగటు 12 వరకు ఉంటోందని తెలిపాడు.ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఎనిమిది ఇన్నింగ్స్‌లలో, చాహల్ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్‌లకు 64 బంతుల్లో 110 పరుగులు ఇచ్చి ఒకే ఒక వికెట్ మాత్రమే తీశారు. ఇది అతని వైఫల్యాన్ని నిదర్శనంగా మారింది. అందుకే ఇవాళ ఎస్ఆర్‌హెచ్‌తో జరిగే మ్యాచ్‌లో ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మలపై చాహల్‌తో బౌలింగ్ చేయించడానికి అయ్యర్ అంత త్వరగా నిర్ణయం తీసుకోకపోవచ్చని సంజయ్ అభిప్రాయపడ్డాడు. ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్‌లకు గతంలో బాగా బౌలింగ్ చేసినా, ప్రస్తుతం ఇబ్బంది పడటానికి గల కారణాన్ని చాహల్ స్వీయ సమీక్షించుకోవాలని సంజయ్ బంగర్ సూచించారు.

## భారత టీ20 జట్టులో వైభవ్ సూర్యవంశీకి అవకాశం!

యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ 2026లో అద్భుత ప్రదర్శనలు కనబరుస్తున్నాడు. ప్రపంచ మేటి బౌలర్లను కూడా తొలి బంతి నుంచే అటాక్ చేస్తూ సిక్సర్లతో విరుచుకుపడుతున్నాడు. అయితే వైభవ్ సూర్యవంశీని టీమిండియాలోకి తీసుకోవాలంటూ గత కొద్ది రోజులుగా డిమాండ్లు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వెస్టిండీస్ దిగ్గజ బౌలర్, ప్రముఖ వ్యాఖ్యాత ఇయాన్ బిషప్ భారత ద్వితీయ శ్రేణి టీ20 భారత జట్టును ఎంచుకున్నాడు. అందులో వైభవ్ సూర్యవంశీకి ఓపెనర్‌గా చోటు ఇచ్చాడు.ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరఫున అద్భుతంగా రాణిస్తోన్న యశస్వి జైస్వాల్‌ను పక్కన పెట్టి వైభవ్‌ను ఎంచుకోవడం విశేషం. వైభవ్‌తో పాటు ఓపెనర్‌గా స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌కు బిషప్ ఛాన్స్ ఇచ్చాడు. బ్యాకప్ ఓపెనర్‌గా పంజాబ్ కింగ్స్ విధ్వంసకర ప్లేయర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్‌కు చోటు దక్కింది. ఈ సందర్భంగా బిషప్ మాట్లాడాడు. 'నా జట్టులో ముగ్గురు ఓపెనర్లను తీసుకుంటాను. లెఫ్ట్- రైట్ కాంబినేషన్ కోసం వైభవ్ సూర్యవంశీని ఎంపిక చేస్తాను. అతడు అంతర్జాతీయ క్రికెట్ అరంగేట్రానికి సిద్ధంగా ఉన్నాడని నమ్ముతున్నాను. ఇక మిడిలార్డర్‌లో శ్రేయస్ అయ్యర్, దేవదత్ పడిక్కల్, రజత్ పాటీదార్ వంటి స్టార్ ప్లేయర్లు సరిగ్గా సరిపోతారు. ఆల్‌రౌండర్లలో కృనాల్ పాండ్య, నితీశ్ కుమార్ రెడ్డి, బౌలర్లలో భువనేశ్వర్ కుమార్, ప్రిన్స్ యాదవ్, మొహ్సిన్ ఖాన్, ప్రసిద్ధ్ కృష్ణ, చాహల్‌ను ఎంపిక చేస్తాను' అని బిషప్ తెలిపాడు.ఐపీఎల్ 2026 తర్వాత భారత జట్టు ఐర్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. అక్కడ రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడనుంది. ఈ సిరీస్‌లో సీనియర్ ప్లేయర్లకు బీసీసీఐ విశ్రాంతి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో వైభవ్ సూర్యవంశీ, ప్రియాంశ్ ఆర్య వంటి యువ ప్లేయర్లకు భారత జట్టులో చోటు దక్కే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే, యువ ప్రతిభను వెలుగులోకి తెచ్చేందుకు బీసీసీఐ.. రెండు టీ20 జట్లను తయారు చేయనున్నట్లు వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే.






# సుకుమార్‌తో రామ్‌చరణ్ తదుపరి చిత్రం

## జూలైలో పట్టాలకెక్కే అవకాశం



కథానాయకుడు రామ్‌చరణ్ 'పెద్ది' సినిమాని ఇప్పటికే పూర్తి చేశారు. ఇది జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో ఇప్పుడు అందరి చూపు ఆయన తదుపరి చిత్రంపై పడింది. 'ఆర్‌సీ17' వర్కింగ్ టైటిల్‌తో సెట్స్‌పైకి వెళ్లనున్న ఆ సినిమాకి సుకుమార్ దర్శకత్వం వహించనున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ చిత్ర స్క్రిప్ట్ పనులు ఓ కొలిక్కి వచ్చాయని.. సుకుమార్ దీనికి తుది మెరుగులు దిద్దడంలో తలమునకలై ఉన్నారని తెలిసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ సినిమా చిత్రీకరణకు సంబంధించి ఓ ఆసక్తికర కబురు బయటకొచ్చింది. ఈ కొత్త చిత్రాన్ని జులైలో పట్టాలెక్కిం చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మైత్రీకి చెందిన నిర్మాతల్లో ఒకరైన చెర్రీ వెల్లడించారు. 'రంగస్థలం' విజయం తర్వాత చరణ్ – సుక్కు కలయికలో రానున్న రెండో చిత్రం కావడంతో ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి. దీనికి తగ్గట్లుగానే ఈసారి సుకుమార్ తనదైన శైలిలో మరో శక్తిమంతమైన మాస్ యాక్షన్ కథను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

# విజయ్ విజయంతో మారిన సీన్

## జననాయగన్ విడుదలకు క్లియర్ కానున్న లైన్

తమిళ స్టార్ హీరో జోసెఫ్ విజయ్ సినీ ప్రయాణంలో అత్యంత కీలకంగా నిలిచిన చిత్రం 'జన నాయగన్' ఇప్పుడు ఇండియన్ సినిమా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాను తన ఆఖరి చిత్రంగా ప్రకటించిన విజయ్, ఇకపై పూర్తిస్థాయిలో రాజకీయాలపై దృష్టి పెట్టనున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్‌కు ప్రత్యేకమైన ప్రాధాన్యం ఏర్పడింది. ప్రతిభావంతుడైన దర్శకుడు హెచ్ వినోద్ తెరకెక్కించిన ఈ చిత్రం అసలు ఎన్నికలకు ముందు విడుదల కావాల్సి ఉంది. అయితే పలు కారణాల వల్ల సినిమా విడుదల వాయిదా పడింది. నిర్మాణంలో ఆలస్యం, రాజకీయ పరిస్థితులు, అలాగే అనుకోని అడ్డంకులు 'జన నాయగన్' ప్రయాణాన్ని కష్టతరం చేశాయి. ఇంతేకాకుండా, ఈ చిత్రానికి సంబంధించిన ఓటీటీ డీల్ కూడా మధ్యలో నిలిచిపోయినట్లు ప్రచారం జరిగింది. అదే సమయంలో సినిమాపై ఉన్న హైప్ కూడా కొంత వరకు తగ్గిందనే అభిప్రాయాలు వినిపించాయి. ఈ పరిణామాలన్నీ కలిసి సినిమా ప్రభావం తగ్గిపోయిందనే సందేహాలు వ్యక్తమయ్యాయి. అయితే తాజా రాజకీయ పరిణామాలు 'జన నాయగన్'కు పూర్తిగా కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి. తమిళనాడులో జరిగిన ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని పార్టీ ఘనవిజయం సాధించడంతో ఆయన అభిమానుల్లో అపారమైన ఉత్సాహం కనిపిస్తోంది. ఒక హీరోగా మాత్రమే కాకుండా, నాయకుడిగా కూడా విజయ్‌పై ఉన్న విశ్వాసం ఇప్పుడు మరింత బలపడింది. ఇప్పటికే గతంలో 'గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం' వంటి భారీ ప్రాజెక్ట్‌తో విజయ్ తన బాక్సాఫీస్ స్టామినాను నిరూపించారు. భారీ బడ్జెట్, భారీ అంచనాల మధ్య వచ్చిన ఆ సినిమా కూడా అనుమానాలను చెరిపేసి మంచి వసూళ్లు సాధించింది. ఇప్పుడు అదే స్థాయిలో, అంతకంటే ఎక్కువగా 'జన నాయగన్'పై అంచనాలు నెలకొన్నాయి.ముఖ్యంగా, ఒక నటుడు ముఖ్యమంత్రిగా మారిన తర్వాత విడుదలవుతున్న అతని ఆఖరి సినిమా కావడం ఈ చిత్రానికి అదనపు క్రేజ్ తీసుకొచ్చింది. అభిమానులు ఈ సినిమాను కేవలం




సినిమాగా కాకుండా, ఒక భావోద్వేగంగా చూస్తున్నారు. తమ హీరో రాజకీయాల్లో విజయం సాధించిన ఆనందంలో, ఈ సినిమాకు అపారమైన ఓపెనింగ్స్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. బాక్సాఫీస్ ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, 'జన నాయగన్' ఓపెనింగ్స్ కోలీవుడ్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా రికార్డులు బద్దలు కొట్టే అవకాశముంది. మొదటి రోజు వసూళ్లు ఊహించలేనంత స్థాయిలో ఉండొచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. ఒకవేళ సినిమాకు పాజిటివ్ టాక్ వస్తే, వసూళ్లు ఎక్కడ ఆగుతాయో అంచనా వేయడం కూడా కష్టమవుతుంది.

# విశ్వంభర బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్

## హరిగౌరవకు అప్పగించిన చిత్రబృందం




మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న తాజా సోషియో–ఫాంటసీ చిత్రం విశ్వంభరపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సంక్రాంతికి 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న చిరంజీవి, ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. 'బింబిసార'తో సక్సెస్ అందుకున్న దర్శకుడు మల్లిడి వశిష్ఠ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తోంది. పురాణాల నేపథ్యంలో 14 లోకాల కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం విజువల్ వండర్‌గా నిలవనుందని చిత్రబృందం చెబుతోంది. లోకాలను కాపాడే రక్షకుడిగా చిరంజీవి వింటేజ్ లుక్‌లో కనిపించనున్నారని సమాచారం. ఈ సినిమాలో చిరంజీవికి జోడీగా త్రిష కృష్ణన్ నటిస్తోంది. దాదాపు దశాబ్దం తర్వాత ఈ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటం విశేషం. అలాగే ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్ వంటి నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. జూలై 10న ఈ చిత్రం విడుదలయ్యే అవకాశముందని టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉంటే, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా మ్యూజిక్ డిపార్ట్‌మెంట్‌లో ఆసక్తికర మార్పు చోటుచేసుకుంది. ఇప్పటికే ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న విషయం తెలిసిందే. అయితే తాజా సమాచారం ప్రకారం, నేపథ్య సంగీతం బాధ్యతలను యువ సంగీత దర్శకుడు హరి గౌరకు అప్పగించినట్లు తెలుస్తోంది. పాటల కంపోజిషన్‌ను కీరవాణి చూసుకుంటుండగా, భారీ యాక్షన్ సన్నివేశాలు, ఫాంటసీ ఎలిమెంట్స్‌కు



పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించే బాధ్యతను హరి గౌర తీసుకున్నారని సమాచారం. ఇప్పటికే ఆయన తన పనిని ప్రారంభించారని సినీ వర్గాలు చెబుతున్నాయి. హరి గౌర గతంలో చేసిన ప్రాజెక్టులు ఆయన ప్రతిభను నిరూపించాయి. ముఖ్యంగా హనుమాన్ చిత్రానికి అందించిన సంగీతం మంచి ప్రశంసలు అందుకుంది. అలాగే 'మిరాయ్' వంటి సినిమాలకు ఇచ్చిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది. మెలోడీస్‌తో పాటు గూస్‌బమ్స్ తెప్పించే బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ఇవ్వడంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది.



# ఓటిటిలోకి వచ్చేసిన పాపం ప్రతాప్

టాలీవుడ్ యంగ్ టాలెంటెడ్ నటుడు తిరువీర్ హీరోగా నటించిన లేటెస్ట్ విలేజ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'పాపం ప్రతాప్' ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఏప్రిల్ 17న థియేటర్లలో విడుదలై మంచి విజయాన్ని అందుకున్న ఈ చిత్రం సుమారు మూడు వారాల తర్వాత డిజిటల్ స్ట్రీమింగ్‌కు వస్తోంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'ఈటీవీ విన్' ఈ సినిమా డిజిటల్ హక్కులను సొంతం చేసుకోగా మే 7 నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఎస్పీ దుర్గా నరేష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో తిరువీర్ సరసన పాయల్ రాధాకృష్ణ హీరోయిన్‌గా నటించగా, అజయ్ ఘోష్ కీలక పాత్రలో మెరిశారు. తండ్రి ఇష్టానికి వ్యతిరేకంగా ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకున్న ప్రతాప్ అనే యువకుడికి, పెళ్లయిన మూడు రోజులకే తన భార్య దూరమవ్వడం.. ఆమె తనపై ఒక వింత ఆరోపణ చేయడం అనే ఆసక్తికరమైన పాయింట్‌తో ఈ సినిమా సాగుతుంది. గ్రామీణ నేపథ్యంలో సాగే సహజసిద్ధమైన కామెడీ మరియు భావోద్వేగాల కలయికతో రూపొందిన ఈ చిత్రం డిజిటల్ వేదికగా రాబోతుండడంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**